ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 5-06-2026 పేజీలు : 16

సర్వీసు రికార్డుల అప్‌లోడ్
## గడువు పెంపు

కాటారం, జూన్ 4 (విజన్ ఆంధ్ర): ఉద్యోగుల వ్యక్తిగత సర్వీసు రికార్డుల అప్‌లోడ్ గడువును ఈ నెల 8 వతేదీ వరకూ పొడిగిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత సర్వీసు రికార్డును మే నెలాఖరులోపు ఆర్థిక శాఖకు చెందిన హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని గతంలో ఉత్తర్వులిచ్చింది. ఇంకా కొందరు అప్‌లోడ్ చేయనందున తాజాగా జూన్ 8 వరకు గడువు పొడిగించింది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ముగిసిన
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, జూన్ 4 (విజన్ ఆంధ్ర) : ఉమ్మడి జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి సీఎం ప్రసంగించారు.
అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భూసేకరణ పూర్తి చేయకుండా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవు
భూసేకరణకు మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేయాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకుని భూసేకరణ పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత జిల్లాల కలెక్టర్లదే
కలెక్టర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణకు సంబంధించి అవసరమైన నిధులు ఎప్పటికప్పుడు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది



## మక్తల్-పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

**పంప్ హౌస్ పనులువేగవంతంగా చేపట్టాలనిఆదేశం.**
**ఇరిగేషన్ ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని పరిశీలించిన సీఎం.**
**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**



మక్తల్, మాగనూరు, జూన్ 4 (విజన్ ఆంధ్ర) మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. భీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి కర్ణాటక మంత్రి బోసు రాజు నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి లకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ 8 పేజీలో...

### శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి కృషి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 4 : బుధవారం రోజున శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్, 86వ పాలకమండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సమావేశము తెలంగాణ ప్రభుత్వ సచివాలయం సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా అధ్యక్షత వహించారు. ఈసమావేశానికి హుస్నాబాద్ ప్రాంతం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మరియు పొలిశెట్టి రజిత సంగమిత్ర కళాశాల, పాలకమండలి సభ్యులుగా హాజయ్యారు. ఈ సందర్బంగా విధివిధానాలను నిర్ణయించడంలో తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి సతీష్ కుమార్ హాజరై శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై పాలకమండలి ముందు నివేదికను సమర్పించారు. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి కొరకై వివిధ పనుల కొరకు నిధులను కేటాయిస్తూ నిర్ణయాలు తీసుకున్నారు.

### గంజాయి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ

బెల్లంపల్లి, జూన్ 4 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ భాస్కర్ మాట్లాడుతు గంజాయి వినియోగం వల్ల యువత భవిష్యత్తు ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాలు పడతాయని పేర్కొన్నారు. కాబట్టి యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీకిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,2టౌన్ ఎసై కిరణ్ కుమార్ , నాయకులు దావరమేష్ , నాయకులు, బస్తీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కుంభకోణాలను కప్పిపుచ్చేందుకే బాల్క సుమన్‌పై అక్రమ అరెస్టులు

- రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర ధ్వజం
- ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చేస్తామన్న రేవంత్ రెడ్డిపై ఎందుకు చర్యలు లేవు? 8 పేజీలో...
- సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం.. రూ. 1600 కోట్ల గోల్‌మాల్‌పై కేంద్రం, సీఎం సమాధానం చెప్పాలి
- చంచల్‌గూడ జైలులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# మండల కేంద్రంలో ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం..

కుకునూరుపల్లి, జూన్ 04,విజన్ ఆంధ్ర : పరిసరాల పరిశుభ్రత, రానున్న వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై కుకునూరుపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు అంశాలు చర్చించారు. పారిశుధ్యం, ఇంకుడు గుంతల నిర్మాణం,ఓటరు లిస్టుల సవరణ, వన మహోత్సవం, త్రాగు నీరు వంటి వివిధ విషయాలపై సమగ్రంగా విశ్లేషణ చేసారు. గ్రామంలో ఉన్న వివిధ సమస్యలను ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధుల ద్రుష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వరిగంటి శాస్త్రి, ఎంపీడీఓ రాంప్రసాద్, ఎంఈఓ బచ్చలి సత్తయ్య, ఎంపీవో నాగభూషణం, వ్యవసాయ అధికారి గోవిందరాజు, పంచాయతీరాజ్ ఏఈ ఆదర్శ, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపసర్పంచ్ దొంతి సత్యం, వార్డు సభ్యులు శ్రీనివాస్, నరేష్, కారో



బార్‌అం శ్రీధర్, రాజు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఈఓ ను సన్మానించిన సర్పంచ్.



కుకునూరుపల్లి, జూన్ 04, విజన్ ఆంధ్ర : ఇటీవలే జిల్లా నూతన విద్యా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వరిగంటి శాస్త్రి మొదటి సారిగా కుకునూరుపల్లి మండలానికి వచ్చిన సందర్భంగా కుకునూరుపల్లి సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య, ఎంపీడీఓ రాంప్రసాద్, పిఆర్టియు మండల అధ్యక్షులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దొంతి సత్యం, సెక్రటరీ స్వప్న, కారోబార్ శ్రీధర్ తదితరులున్నారు.

# సెలవు మంజూరులో నిబంధనలు పాటించాలి!

అక్కన్నపేట , జూన్ 4 విజన్ ఆంధ్ర : ఉద్యోగ, ఉపాధ్యాయులు సెలవు మంజూరు సందర్భంలో విధిగా జాగ్రత్తలు తీసుకోవాలి. నిబంధనలు పాటించాలి. ముఖ్యంగా, వేసవి సెలవుల్లో చాలా మంది టీచర్లు విదేశీ సందర్శనకు వెళ్తుంటారు. కొంత మంది టీచర్లు పాఠశాల చివరి పని దినమైన ఏప్రిల్ 23 నాడు విధులకు హాజరై, ఆ తర్వాత వేసవి సెలవుల్లో విదేశాలకు వెళ్తారు. మరికొందరు ఏ ఫిబ్రవరి, మార్చి నెలలోనో విదేశాలకు వెళ్లి పాఠశాల పునఃప్రారంభమయ్యే జూన్ 12న పాఠశాలకు హాజరవుతారు. ఇంకొందరు ఏప్రిల్ 23 నాడు పాఠశాలకు హాజరై వేసవి సెలవుల్లో ఖూ వెళ్లి... వేసవి సెలవులు ముగియక ముందే ఇండియా వచ్చి జూన్ 12 నాడు యథావిధిగా స్కూలుకు అటెండవుతారు. ఈ నేపథ్యంలో విదేశాలకు వెళ్లే టీచర్లుకు లీవ్ మంజూరు చేసే అధికారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

1. లీవ్ మంజూరు అవసరం లేని సందర్భం:

పాఠశాల చివరి పని దినమైన ఏప్రిల్ 23న పాఠశాలకు హాజరై, వెకేషన్ లో విదేశాలకు వెళ్లి తిరిగి వచ్చి రీఓపెనింగ్ రోజు... జూన్ 12న స్కూలుకు వచ్చిన వారికి ఎలాంటి లీవ్ అవసరం లేదు. అయితే, వీరు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అధికారికి రిపోర్ట్ చేయాలి. హెడ్‌క్వార్టర్స్ వదిలి వెళ్లే అధికారులు సెలవు రోజుల్లో కలెక్టర్ అనుమతితో స్వస్థలాలకు వెళ్లినట్లే, ఇది కూడా పరిగణించబడుతుంది.

2. సెలవు అవసరమయ్యే సందర్భాలు:

వేసవి సెలవుల కంటే ముందే... ఫిబ్రవరి, మార్చి నెలల్లో విదేశాలకు వెళ్లినా, లేదా వేసవి సెలవులు ముగిసిన తర్వాత కూడా విదేశాల్లోనే ఉండిపోయినా నిబంధనల ప్రకారం లీవ్ మంజూరు చేయించుకోవాలి.

3. ఏ రకమైన లీవ్ మంజూరు చేయవచ్చు?

విదేశీ ప్రయాణాలకు సంబంధించి కమ్యూటెడ్ లీవ్ మినహా మిగిలిన ఏ రకమైన లీవ్ అయినా మంజూరు చేయవచ్చు. అయితే దీనికి ఒక మినహాయింపు ఉంది. ఒకవేళ ఉద్యోగి/ఉపాధ్యాయుడు ఆరోగ్య కారణాల దృష్ట్యా, వైద్య చికిత్స కోసం విదేశాలకు వెళ్తుంటే మాత్రం కమ్యూటెడ్ లీవ్‌ను మంజూరు చేయవచ్చు.

4. మొత్తం పీరియడ్ 180 రోజుల లోపు అయితే..!

వేసవి కలుపుకొని విదేశాలకు వెళ్లే ఉద్యోగ, ఉపాధ్యాయులు మరియు అధికారులు ఒక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. వేసవి సెలవులను కూడా కలుపుకొని మొత్తం పీరియడ్ 180 రోజుల లోపు ఐన పక్షంలో వేసవి సెలవులను Prefix/Suffix చేసి మిగతా పీరియడ్ కి మాత్రమే ఎలిజబుల్ లీవ్ శాంక్షన్ చేయాలి.

5.ఞఖశ్రీఖతీఎ జశ్రీఖఱఎ :విదేశాలకు వెళ్లే టీచర్లకు ముందస్తు పర్మిషన్ మాత్రమే ఉంటుంది. ముందస్తు లీవ్ శాంక్షన్ చేయడం లేదు. కాబట్టి, విదేశాల నుంచి తిరిగి వచ్చాకే DDO\T Salary Claim చేయాలి.

# వర్షానికి తడిసిన ధాన్యం..



కుకునూరుపల్లి, జూన్ 04,విజన్ ఆంధ్ర : గురువారం మండలంలో పలు చోట్ల కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. మండలంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో సంచులలో నింపి, ధాన్యం మిల్లుకు తరలించే క్రమంలో హఠాత్తుగా కురిసిన వర్షంతో సంచులన్నీ తడిసిపోయాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో అధికారులు స్పందించి ఉంటే ఈ నష్టం జరగకపోయేదని రైతులు వాపోయారు.

# జిల్లాలో పారిశ్రామికా భివృద్ధికి మరో మైలురాయి

హత్నూర మండలం బోరపట్ల శివారులో తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ వాయిస్ టుడే నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని బోరపట్ల గ్రామ శివారులో తెరానిమ్ బయోలాజిక్స్ యూనిట్ ప్రారంభం ద్వారా తెలంగాణ బయోఫార్మా రంగంలో మరో కీలక ముందడుగు పడిందని, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఇది నూతన ఊతాన్ని అందిస్తుందని మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోహత్నూర మండలం బోరపట్ల శివారులో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన తెరానిమ్ బయోలాజిక్స్ తయారీ యూనిట్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారదర్శక విధానాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉండటంతో ప్రపంచ స్థాయి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. బయోటెక్నాలజీ, ఔషధ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే దేశంలో అగ్రగామిగా నిలిచిందని, ఔషధ రంగంలో ఆధునిక సాంకేతికతతో కూడిన తెరానిమ్ బయోలాజిక్స్ వంటి సంస్థల రాకతో రాష్ట్రం అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని అన్నారు.




మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అత్యాధునిక బయోలాజికల్ ఔషధాల తయారీలో ఈ యూనిట్ కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ఇలాంటి సంస్థలు బలాన్ని చేకూరుస్తాయని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా ఔషధ, బయోటెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, పరిశ్రమల విస్తరణతో పాటు స్థానిక ప్రజల జీవనోపాధి అవకాశాలు కూడా గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సంస్థలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అడిషనల్ కలెక్టర్ పాండు, అధికారులు, పాల్గొన్నారు.

# వార్డు సభలతో సమస్యల పరిష్కారం - చైర్ పర్సన్ జీ.సంధ్యారాణి



రామకృష్ణాపూర్,విజన్ ఆంధ్ర (జూన్ 4): వార్డు సభల ఏర్పాటు ద్వారా తమ సమస్యలను నేరుగా పరిష్కరించుకోవచ్చని క్యాతన్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,5,9,15 వార్డులలో నిర్వహించిన వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరితతో కలిసి ఆమె పాల్గొన్నారు. వార్డుల్లో నెలకొన్న వివిధ సమస్యలపై సంబంధిత వార్డు కౌన్సిలర్లు తమ సమస్యలను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డుల్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్వో సతీష్ రావు,టిఎంసి శ్రీధర్,కుమార్,ఆయా వార్డుల కౌన్సిలర్లు,ప్రజలు పాల్గొన్నారు.



## కోనాపూర్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట : విజన్ ఆంధ్ర : సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివకుమార్ గౌడ్ తండ్రి ఆంజనేయులు గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కోనాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ కోక సుశీల అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను కూడా కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరణాలకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట సదాశివపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, కార్యదర్శి అరిపోద్దిన్, కోనాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శివకుమార్, సంగమేశ్వర్, గ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు మనోహర్, అంజయ్య, మల్లేశం, సిద్దన్న, లియాసత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

సదాశివపేట : విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవము పురస్కరించుకొని బుధవారం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా రామకృష్ణ విద్యార్థులనుద్దేశించి

జీవరాశులు జీవించడానికి,వాటి మనుగడకు అవకాశం ఉన్న ఒకే ఒక గ్రహం భూగ్రహం.ఐతే మానవ కార్యకలాపాలు,విచక్షణారహిత అభివృద్ధి,సహజ వనరుల దుర్వినియోగం వంటి కారణాలతో ఇప్పుడు ఈ భూగ్రహం అధిక వేడి, వరదలు,తుపాన్లు,భూ,జల,వాయు కాలుష్యాలు,ప్లాస్టిక్ మరియు అనేక వ్యర్థ పదార్థాలతో నిండి పోతుంది.ఇది ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో భూగ్రహ ఉనికి కే ప్రమాదం అని అన్నారు.

ఈ భూగ్రహాన్ని రక్షించడం కోసం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అత్యంత ప్రాముఖ్యతతో నిర్వహించబడుతుంది పర్యావరణ పరిరక్షణ పై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి దీనికి నాయకత్వం వహిస్తుంది.మొదటిగా 1972 సంవత్సరం లో స్థాపించి 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు.

“ప్రకృతి ప్రేరణ-వాతావరణం కోసం-మన భవిష్యత్తు కోసం.” అనే ఇతివృత్తం తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 వేడుకలు ఈ సారి అజర్ బైజాన్ దేశంలో నిర్వహించనున్నారని తెలియ జేశారు.

ఈ సమావేశం లో వాతావరణ మార్పుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రకృతి ఆధారిత పరిష్కారాలు మరియు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కొరకు కాలుష్య నివారణ మరియు సుస్థిర జీవనం పొందుటకు గాను చేయవలసిన కార్యక్రమాలను రూపొందించనున్నారు.

రైతులు పంటలు వేయటానికి పొలాలను సిద్ధం చేసే పనిలో భాగంగా పొలాలలో ఉన్న గడ్డిని తగులబెడతారు. దీని వల్ల వాతావరణ కాలుష్యం తో పాటు పంటకు ఎంతో మేలు చేసే చిన్న,చిన్న పురుగులు, క్రిములు కూడా చనిపోతాయి.దీని వల్ల ఆదాయం తగ్గుతుంది మరియు పెట్టుబడులు పెరుగుతాయి. అవగాహనా రాహిత్యం తో విచ్చలవిడిగా వాడే రసాయన ఎరువులు వల్ల,పెట్రోల్, డీజిల్,బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను మండించడం వల్ల, పరిశ్రమలు వదిలే పొగ వలన వాతావరణం లో కర్బన పదార్థాలు పెరిగిపోయి భూ, సముద్ర ఉ పరితల వాతావరణాలు వేడెక్కుతున్నాయి అని తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజల సహకారం అవసరం.: డిఈఓ వరిగంట శాస్త్రి

కుకునూరుపల్లి, జూన్ 04,విజన్ ఆంధ్ర :ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజలు సహకరించాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి వరిగంటి శాస్త్రి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనంతో పాటు విద్యార్థులకు ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడికి పంపేందుకు తల్లి తండ్రులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. పది ఫలితాల్లో మండలంలో మొదటి స్థానంలో నిల్చిన కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు. అనంతరం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించిన వారు, కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాల కు ఉచిత



పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలకిషన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సెలవు మంజూరులో నిబంధనలు తప్పనిసరి: విదేశీ ప్రయాణాలపై ప్రత్యేక మార్గదర్శకాలు

### – రిటైర్డ్ ఒకేషనల్ టీచర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి

అక్కన్నపేట జూన్ 4 విజన్ ఆంధ్ర : విదేశీ ప్రయాణాలకు వెళ్లే ఉద్యోగులు, ఉ పాధ్యాయులకు సెలవుల మంజూరులో సంబంధిత అధికారులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని విద్యాశాఖ సూచించింది. ముఖ్యంగా వేసవి సెలవుల సమయంలో విదేశాలకు వెళ్లే ఉపాధ్యాయుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. పాఠశాల చివరి పని దినమైన ఏప్రిల్ 23న విధులకు హాజరై, వేసవి సెలవుల్లో విదేశాలకు వెళ్లి తిరిగి పాఠశాల పునఃప్రారంభ దినం జూన్ 12న విధులకు హాజరైతే ప్రత్యేకంగా సెలవు మంజూరు అవసరం లేదని స్పష్టం చేసింది. అయితే విదేశీ ప్రయాణానికి ముందు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ అనుమతి తప్పనిసరిగా పొందాలని, తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అధికారికి నివేదించాలని సూచించింది. అయితే ఫిబ్రవరి లేదా మార్చి నెలల్లోనే విదేశాలకు వెళ్లడం, లేదా పాఠశాలలు తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా విదేశాల్లోనే కొనసాగడం వంటి




సందర్భాల్లో నిబంధనల ప్రకారం సెలవు మంజూరు పొందాల్సి ఉంటుంది.విదేశీ ప్రయాణాల కోసం సాధారణంగా కమ్యూటెడ్ లీవ్ మినహా ఇతర అర్హత గల సెలవులను మంజూరు చేయవచ్చని పేర్కొన్నారు. అయితే ఆరోగ్య కారణాలతో వైద్య చికిత్స కోసం విదేశాలకు వెళ్తే కమ్యూటెడ్ లీవ్‌ను కూడా మంజూరు చేసే అవకాశం ఉందని వివరించారు.

వేసవి సెలవులను కలుపుకొని మొత్తం విదేశీ పర్యటన వ్యవధి 180 రోజుల లోపు ఉంటే, వేసవి సెలవులను ప్రిఫిక్స్ లేదా సఫిక్స్‌గా పరిగణించి మిగిలిన కాలానికి మాత్రమే అర్హత గల సెలవును మంజూరు చేయాలని సూచించారు. ఇక విదేశీ ప్రయాణానికి ముందస్తు అనుమతి మాత్రమే ఉండటంతో, సంబంధిత ఉపాధ్యాయుడు లేదా ఉద్యోగి తిరిగి వచ్చిన తర్వాతే డీడీఓలు జీతాల క్లెయిమ్ ప్రక్రియ చేపట్టాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# విజయ గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### చింతల్‌లో నూతన శ్రీ విజయ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్, జూన్ 4 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్ న్యూ వివేకానంద నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమాల్లో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయాన్ని అద్భుతంగా నిర్మించిన ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులను అభినందించారు. శ్రీ విజయ గణపతి స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పూజారులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు దాస్ గౌడ్, విశాల్, అనిల్ కుమార్, బుచ్చిరెడ్డి, క్రాంతి కుమార్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హరీశ్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంభీపూర్ కృష్ణ

- గచ్చిబౌలిలోని నివాసంలో మర్యాదపూర్వక భేటీ
- శాలువాతో సత్కరించి పూల బొకే అందజేత
- నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై స్వల్ప చర్చ

కుత్బుల్లాపూర్, జూన్ 4 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తన్నీరు హరీష్ రావు ను శంభీపూర్ కృష్ణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలోని ఆయన నివాసానికి వెళ్లిన శంభీపూర్ కృష్ణ, పూల బొకే అందజేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును శాలువాతో సత్కరించిన శంభీపూర్ కృష్ణ, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పట్ల హరీశ్‌రావు చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం ఇరువురు నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరిపెడ నుంచి వెండితెరకు.

## నటుడిగా తనదైన ముద్ర వేస్తున్న వెంకట్ బంగ్లాలి

మరిపెడ, విజన్ ఆంధ్ర :మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణానికి చెందిన చారుగండ్ల వెంకటేష్ (వెంకట్ బంగ్లా) ప్రస్తుతం తెలుగు చలనచిత్ర రంగంలో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపుసంపాదించు కుంటున్నారు.ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన సినీ ప్రస్థానాన్ని ఒకసారి పరిశీలిస్తే ఎన్నో ఆసక్తికర విషయాలు కనిపిస్తాయి. చిన్ననాటి నుంచే మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు వీరాభిమాని అయిన వెంకట బంగ్లా, చిరంజీవి పాటలు, డ్యాన్సులను అనుకరిస్తూ పెరిగాడు. "చిరంజీవి అంటే వెంకట్.. వెంకట్ అంటే చిరంజీవి" అనేంతగా ఆయన డ్యాన్సులతో పరిసర ప్రాంతాల్లో గుర్తింపు పొందాడు.ఒకరోజు తాను కూడా వెండి తెరపై కనిపించాలని, ప్రేక్షకుల చప్పట్లను అందుకోవాలని కలలు కనేవాడు. ఆ కలలను నిజం చేసుకునే క్రమంలో తన పరిచయాలను ఉపయోగించుకుని 1992–94 ప్రాంతంలో దూరదర్శన్‌లో ప్రసారమైన ఒక సీరియల్‌లో నటించే అవకాశం పొందాడు. ఆ తరువాత చదువుకుంటూనే సినీ రంగంలో అడుగులు వేస్తూ "పరువు ప్రతిష్ట", "తపస్సు", "తెలంగాణ" వంటి చిత్రాల్లో హీరో స్నేహితుడి పాత్రల్లో నటించాడు.అటు వ్యాపార రంగంలోనూ తన ప్రతిభను చాటుకున్న వెంకట్ బంగ్లా, మరిపెడ పట్టణ కేంద్రంలో వ్యాపారం నిర్వహిస్తూ విజయవంతమైన వ్యాపారవేత్తగా నిలిచారు.వ్యాపారాన్ని కొనసాగిస్తూనే సినీ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగారు.మేరా భారత్ మహాన్ చిత్రంలో



కూడా హీరో స్నేహితుడి పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. టెలివిజన్ రంగంలో కూడా ఆయన తనదైన ముద్ర వేశారు. ప్రముఖ నటుడు,నిర్మాత ఈటీవీ ప్రభాకర్ తో ఉన్న స్నేహబంధంతో స్టార్ మా ఛానల్‌లో ప్రసారమైన వదినమ్మ, ఇంటింటి గృహలక్ష్మి, కృష్ణ ముకుందా మురారి వంటి ప్రేక్షకాదరణ పొందిన సీరియల్స్‌లో నటించి, వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ గా మంచి గుర్తింపు సంపాదిం చారు. ప్రస్తుతం రెండు ప్రముఖ తెలుగు చిత్రాల్లో విభిన్న పాత్రలను పోషిస్తున్న వెంకట్ బంగ్లా,ఒక చిత్రంలో స్నేహితుడి పాత్రలో, మరొక చిత్రంలో ప్రత్యేకమైన క్యారెక్టర్‌లో కనిపించబోతు న్నారు. ఈ రెండు సినిమాలు తనకు నటుడిగా మరింత గుర్తింపు తీసుకువస్తాయ ని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్వగ్రామం,స్వస్థలాన్ని మరువకుండా, వ్యాపార రంగం మరియు కళారంగాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న వెంకట్ బంగ్లా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తెలుగు సినీ పరిశ్రమలో రాణిస్తూ మరిపెడ పట్టణానికి మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. "కలలను నమ్మిన వ్యక్తి విజయాన్ని చేరుకుంటాడు. ఆ నమ్మకానికి ప్రతిరూపమే వెంకట్ బంగ్లా" అని ఆయన స్నేహితులు, అభిమానులు అభిప్రాయపడు తున్నారు. వెంకట్ బంగ్లా గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు.. సినీ ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిద్దాం.

## హత్నూర పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ. పారితోష పంకజ్

- హత్నూర పోలీస్ స్టేషన్ ఆవరణ.రికార్డులు, సిబ్బంది బ్యారెక్స్ పరిశీలన.
- ప్రతి రికార్డును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి,
- విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి.
- సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలి.
- పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్....


సంగారెడ్డి జిల్లా హత్నూర జూన్ 4 విజన్ ఆంధ్ర హత్నూర పోలీసు స్టేషన్‌ను గురువారం నాడు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు. తరచూ వాహనాల తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డికి సూచించారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన




విధులను పూర్తి భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని,వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీలో హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుతో ఇంట్లో కాలిపోయిన వస్తువులు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 04, (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురువడంతో కుసుమ కృష్ణ కుమారి (2-78) ఇంటిపై పిడుగు పడగా ఇంట్లోని ఫ్యాన్లు, ఏసీ, బల్బులు అన్నీ కాలిపోయాయి. ఈసందర్భంగా కృష్ణ కుమారి మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం గంట పాటు కురిసిన పిడుగుల వర్షానికి మాఇంటిపై పిడుగు పడడంతో ప్రాణభయం కలిగిందని అన్నారు. ఇంట్లోని వస్తువులన్ని కాలిపోయి లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. వర్షానికి పిడుగు పడి ఇలా కాలిపోవడం ఇది నాలుగో సారని గతంలో రెండు లక్షలు నష్టం వచ్చిందని అన్నారు. 33 కెవి లైన్ వైర్లు ఇంటికి చాలా దగ్గరగా ఉండడం వలన ఇలా జరుగుతున్నదని పలుమార్లు విద్యుత్ అధికారులకు మొర పెట్టుకున్నామని తెలిపారు. గతంలో డిఈఈ రాంబాబు ఆధ్వర్యంలో లైన్ ఒక్క తీగను కొంచెం దూరం జరిపారని దానివల్ల ఏం ఫలితం లేదని ఇప్పుడు మరోసారి తేలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బేకరీ ముందు వేసినట్లుగానే ఐరన్ పోల్ తీసి టవర్ వేస్తే బాగుంటుందని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం కనిపించలేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు 33 కెవి లైన్ మార్చగలరని కోరారు.





# ద్విచక్ర వాహనంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అల్లంపల్లి పర్యటన

## -అల్లంపల్లి ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత నాది వెడ్మ బొజ్జు పటేల్

కడెం, జూన్ 04, (విజన్ ఆంధ్ర) : కడెం మండలం అల్లంపల్లి పర్యటనలో బాగంగా ఉదయం ద్విచక్ర వాహనంలో చేరుకున్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. అల్లంపల్లి గ్రామపంచాయతీలో సమస్యల పై ప్రజలతో చర్చించారు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి, బోర్వెల్స్ డ్రిల్లింగ్ కి ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ కి శానిటేషన్ కిట్స్ పంపిణీ చేశారు మరియు బాబానాయక్ తండా లో వివో, అంగన్వాడీ మరియు గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలకు టెంకాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించ్చెను. గ్రామంలో తిరుగుతూ రోడ్స్, డ్రైనేజీల నిర్మాణానికి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ ఇబ్బందుల వల్ల నిలిపేసిన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు. చాలా కాలంగా ఉన్న అల్లంపల్లి రోడ్డు సమస్య పరిష్కారానికి పూర్తి స్థాయి నివేదికతో రేపు నిర్మల్ జిల్లా కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేయాలని భవేష్ మిశ్రా తో చరవాణిలో మాట్లాడారు. రేపు గ్రామస్తులు నాయకులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సమావేశానికి రావాలని గ్రామస్తుల వద్ద ఉన్న పాత పట్టాలు తీసుకొని రావాలని గ్రామ పెద్దలకు సూచించారు. ఆలంపల్లి రోడ్డు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సుదూర ప్రాంతాల నుండి ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో వారి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్ష కాలంలో గాలి, వాన, పిడుగుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# సాంకేతిక వైద్య సేవల్లో స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ ముందంజ

## -సుచిత్రలో ఘనంగా తొలి వార్షికోత్సవ వేడుకలు

## - బయో ఫైర్ టెక్నాలజీతో ప్రజలకు అత్యుత్తమ సేవలు : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్, జూన్ 4 (విజన్ ఆంధ్ర):132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్రలో గల స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ తొలి వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ వైద్య రంగంలో రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న నేపథ్యంలో ఆధునిక పరికరాలు, నూతన సాంకేతికతలతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా రోగ నిర్ధారణ, చికిత్సా ప్రక్రియలను మరింత వేగవంతం చేసే బయో ఫైర్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడం సంస్థ సేవా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య సేవలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ముందుకు సాగుతున్న స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన “వెల్‌నెస్ ఫ్యామిలీ కార్డు”ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ ఎండీ డాక్టర్ భరత్ రెడ్డి, సీవోవో తరుణ్ ఆదిత్య, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ కార్తీక్, ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, డీజే రమేష్, బాబీ, మహేష్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి




స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 04, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ అభివృద్ధికి అదనపు నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖ పట్టణం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ జూన్ 01నుండి ప్రారంభమైన సందర్బంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. ఈ డివిజన్ పరిధిలో అపారమైన బొగ్గు నిల్వలు, అటవీ సంపద, జల వనరులు, సారవంతమైన భూములు ఉన్నాయని అన్నారు. గత 12ఏళ్లుగా తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించడం లేదని అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే ప్రధాని మోధీ, బీజేపీకి ఇష్టం లేదని ఆరోపించారు. అందుకే తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ పట్ల నిజంగా వివక్ష లేకుంటే వెంటనే కాజీపేట రైల్వే డివిజన్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు బండి సంజయ్ 13లక్షల కోట్లు తెచ్చామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని తెలంగాణ ద్రోహి అని సంభోదించడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు. కేటీఆర్ నీకు కొంచెం అయిన సిగ్గు ఉందా నీ స్వంత చెల్లె నీకు నాయకత్వ లక్షణాలు లేవని వదిలి వెళ్ళిందని అన్నారు. కేటీఆర్ ఇప్పటికైనా బాష మార్చుకోవాలని లేదంటే నీకు అదే రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం సామాజిక భవనం త్వరలో అందుబాటులోకి

## మిగిలిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేస్తాం : బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## జీడిమెట్ల బీరప్పనగర్‌లో పనుల పరిశీలన – కురుమ సంఘం సభ్యుల వినతి





కుత్బుల్లాపూర్, జూన్ 4 (విజన్ ఆంధ్రా): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132వ జీడిమెట్ల డివిజన్ బీరప్పనగర్‌లో నిర్మాణంలో ఉన్న కురుమ సంఘం సామాజిక భవనాన్ని త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గురువారం బీరప్ప కామరాతి దేవాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న సామాజిక భవన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం ప్రతినిధులు భవన నిర్మాణంలో మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయనను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో వివిధ సామాజిక వర్గాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనేక సామాజిక భవనాలను నిర్మించామని తెలిపారు. కురుమ సంఘం సామాజిక భవనం నిర్మాణం ఇప్పటికే తుది దశకు చేరుకుందని, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు నార్లకంటి బాలయ్య, మాజీ అధ్యక్షుడు చంద్రయ్య, చైర్మన్ బి. నరసింహ, పెద్ద కురుమ జి. యాదయ్య, సెల్వోజి జి. సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయికుమార్, నార్లకంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు వి. యాదగిరి, చంద్రశేఖర్, ఈకే శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మహేందర్, సంయుక్త కార్యదర్శి ఎన్. శంకర్, కోశాధికారి ఎన్. జగదీష్ కుమార్, వైస్ చైర్మన్ బాలరాజు, మల్లేష్, సలహాదారులు ఎన్. నాగేష్, ఎన్. పెంటయ్య, కె. అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. వేణు, కులబాంధవులు, బీరప్పనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు, జీడిమెట్ల డివిజన్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపీ ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## – తొలి మోకాలి మార్పిడి విజయవంతం

రామకృష్ణాపూర్, విజన్ ఆంధ్ర (జూన్4) : స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మోకాళ్ళ సమస్యతో బాధపడుతున్న మహిళకు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను ఆర్థోపెడిక్ వైద్యుడు విక్రమ్,నరేష్ గురువారం విజయవంతం చేసినట్లు డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ అడ్మిన్ మధు కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ వైద్య బృందం ఉన్నత నాణ్యత ప్రామాణాలు కలిగిన స్ట్రైకర్ ఇంప్లాంట్స్ సహకారంతో శస్త్ర చికిత్స అందించినట్లు చెప్పారు. కార్మికులకు,కార్మిక కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

# డ్రాప్‌అవుట్‌లు లేకుండా చూడాలి

## - సర్పంచ్ వెంకటేష్



బెల్లంపల్లి జూన్ 4 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలం తాటిగూడ గ్రామంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు
ఈసందర్భంగా ముఖ్య అధితిగా హాజరైన గ్రామ సర్పంచ్ మడావి వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఏ ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకుండా చూడాలని పిలుపునిచ్చారు. పిల్లలు బడి మానేయడానికి గల కారణాలను గుర్తించి పరిష్కరించేందుకు సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తాటిగూడను నూరు శాతం అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాబాయ్ జ్ఞాపకాలను మరువలేము - అమరేంద్ర

**- క్రీ.శే. మాసినేని రామయ్య చిరునవ్వు ఆయన జ్ఞాపకాలు ఆత్మీయ పలకరింపు ఎప్పటికి పదిలంగా ఉంటాయి**

**- ఆయన ఆగుగు జాడల్లో నే పయనిస్తాం**

అనంతపురం జూన్ 4 ( విజన్ ఆంధ్ర ) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాసినేని గ్రాండ్ యజమాని దివంగత మాసినేని రామయ్య వైకుంఠ సమారాధన గురువారం కుటుంబసభ్యులు బంధుమిత్రులు సరియోభిలాసుల నడుమ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామయ్య అన్న కుమారుడు మాసినేని అమరేంద్ర మాట్లాడుతూ మా బాబాయ్ జ్ఞాపకాలను అయన చిరునవ్వును ఎప్పటికి మరువలేమని మాసినేని అమరేంద్ర తెలిపారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మాసినేని అమరేంద్ర అన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

సదాశివపేట : విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవము పురస్కరించుకోని బుధవారం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.
ఈ సందర్భంగా రామకృష్ణ విద్యార్థులనుద్దేశించి జీవరాశులు జీవించడానికి,వాటి మనుగడకు అవకాశం ఉన్న ఒకే ఒక గ్రహం భూగ్రహం.ఐతే మానవ కార్యకలాపాలు,విచక్షణారహిత అభివృద్ధి,సహజ వనరుల దుర్వినియోగం వంటి కారణాలతో ఇప్పుడు ఈ భూగ్రహం అధిక వేడి, వరదలు,తుపాన్లు,భూ,జల,వాయు కాలుష్యాలు,ప్లాస్టిక్ మరియు అనేక వ్యర్థ పదార్థాలతో నిండి పోతుంది.ఇది ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో భూగ్రహ ఉనికి కే ప్రమాదం అని అన్నారు. ఈ భూగ్రహాన్ని రక్షించడం కోసం ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అత్యంత ప్రాముఖ్యతతో నిర్వహించబడుతుంది పర్యావరణ పరిరక్షణ పై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి దీనికి నాయకత్వం వహిస్తుంది.మొదటిగా 1972 సంవత్సరం లో స్థాపించి 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. “ ప్రకృతి ప్రేరణ–వాతావరణం కోసం–మన భవిష్యత్తు కోసం.” అనే ఇతివృత్తం తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 వేడుకలు ఈ సారి అజర్ బైజాన్ దేశంలో నిర్వహించనున్నారని తెలియ జేశారు.
ఈ సమావేశం లో వాతావరణ మార్పుల సమస్యను ఎదుర్కోవడానికి



ప్రకృతి ఆధారిత పరిష్కారాలు మరియు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ కొరకు కాలుష్య నివారణ మరియు సుస్థిర జీవనం పొందుటకు గాను చేయవలసిన కార్యక్రమాలను రూపొందించనున్నారు.
రైతులు పంటలు వేయటానికి పొలాలను సిద్ధం చేసే పనిలో భాగంగా పొలాలలో ఉన్న గడ్డిని తగులబెడతారు. దీని వల్ల వాతావరణ కాలుష్యం తో పాటు పంటకు ఎంతో మేలు చేసే చిన్న,చిన్న పురుగులు, క్రిములు కూడా చనిపోతాయి.దీని వల్ల ఆదాయం తగ్గుతుంది మరియు పెట్టుబడులు పెరుగుతాయి. అవగాహనా రాహిత్యం తో విచ్చలవిడిగా వాడే రసాయన ఎరువులు వల్ల,పెట్రోల్, డీజిల్,బొగ్గు వంటి శిలాజ ఇంధనాలను మండించడం వల్ల, పరిశ్రమలు వదిలే పొగ వలన వాతావరణం లో కర్బన పదార్థాలు పెరిగిపోయి భూ, సముద్ర ఉపరితల వాతావరణాలు వేడెక్కుతున్నాయి అని తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# గ్లోబల్ స్కూల్‌ల్లో ఉపాధ్యాయుల శిక్షణ పూర్తి

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) జూన్ 04: జగద్గిరిగుట్టలోని గ్లోబల్ మోడల్ హై స్కూల్‌లో ప్రముఖ మెంటర్, ట్రైనర్ శ్రీ వివేక్ చంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్లోబల్ మోడల్ హై స్కూల్ మరియు రైన్‌బో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ వర్క్‌షాప్‌లో ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థుల భాగస్వామ్యం పెంచే విధానాలు, క్లాస్‌రూమ్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఏఐ ఆధారిత టీచింగ్ టూల్స్ వినియోగం వంటి అంశాలపై వివేక్ చంద్ర ఉపాధ్యాయులకు ప్రాయోగిక శిక్షణ అందించారు.
ఈ కార్యక్రమంలో గ్లోబల్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పెండ్యాల నాగరాజు, కరస్పాండెంట్ వెంకటస్వామి మరియు రైన్‌బో మోడల్ స్కూల్ కరస్పాండెంట్ విష్ణువర్ధన్ పాల్గొని ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు. నేటి విద్యా విధానంలో ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను పెంపొందించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.



పాల్గొన్న ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం ద్వారా కొత్త ఆలోచనలు, బోధనా నైపుణ్యాలు మరియు విద్యార్థులను ప్రోత్సహించే విధానాలపై ఎంతో ఉపయోగకరమైన అవగాహన పొందినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా మిరాజ్ ఫాతిమా అదే విధంగాపాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ఉపాధ్యాయులు నిరంతరం కొత్త పద్ధతులను నేర్చుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.

# హత్నూర పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ

**- హత్నూర పోలీస్ స్టేషన్ ఆవరణ.రికార్డులు, సిబ్బంది బ్యారెక్స్ పరిశీలన**

**- ప్రతి రికార్డును ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి.**

**- సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి - జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్....**

సంగారెడ్డి , హత్నూర జూన్ 4 : విజన్ ఆంధ్ర : హత్నూర పోలీసు స్టేషన్‌ను గురువారం నాడు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.
అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు.
తరచూ వాహనాల తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు–రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డికి సూచించారు.
సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.



పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ తనిఖీలో హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 వరకు ఇసుక తవ్వకాలు బంద్: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప, జూన్ 4 (విజన్ ఆంధ్ర) నదీ గర్భంలో ఆగస్టు 15 వరకు ఇసుక తవ్వకాలు బంద్ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సస్టైనబుల్ శాండ్ మైనింగ్ మార్గదర్శకాలు ప్రకారం జూన్ 1 నుంచి ఆగస్టు 15 వరకు నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు నిలిపి వేయాలన్నారు. స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకను మాత్రమే రవాణా చేసే విధంగా, చర్యలు చేపట్టాలన్నారు

## మక్తల్-పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

ద్వారా ముఖ్యమంత్రికి ఇరిగేషన్ అధికారులు వివరించారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను సీఎం పరిశీలించారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి పంప్ హౌస్ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శశ్రీధర్, చీఫ్ ఇంజనీరు ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్ పాల్గొన్నారు.

# పేదల ఇంటి స్థలాలపై జేసిబి తో దౌర్జన్యానికి పాల్పడుతున్న సమాచార పౌర సంబంధాల శాఖ మహిళ ఉద్యోగి





## - బిన్న కులాలతో, బిన్న వృత్తులతో అనేక రకాలు అక్రమ ఇంటి స్థలాలు లబ్ది

బద్వేలు, జూన్ 4 (విజన్ ఆంధ్ర) బద్వేల్ పట్టణానికి చెందిన అన్నపురెడ్డి వెంకటలక్ష్మి (దొమ్మర) 1994 సం,,లో బద్వేల్ మండలం చెన్నంపల్లి గ్రామ పొలంలో సర్వేనెంబర్ 1769 /1లో ప్లాట్ నెంబర్ 362 మూడు సెంట్లుగా నివాస స్థలం అన్నపురెడ్డి వెంకట లక్ష్మమ్మ పేరుతో కేటాయించడం జరిగిందని 31-3-2023 లో కడప జిల్లాలో సమాచార పౌర సంబంధాల శాఖ నందు ఆఫీసు సబార్డినేటర్ గా విధుల్లో చేరడం జరిగింది అనంతరం 2006 లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ కింద బద్వేలు టౌన్ లోని 14 వార్డు నందు సర్వే నంబర్ 1795/2 లో ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ బీడీ కార్మికురాలిగా ఎస్సీ కులానికి చెందిన వారిగా ప్రభుత్వం ద్వారా అక్రమంగా పక్కా గృహం పొందినదని బద్వేలు మున్సిపాలిటీ విద్యానగర్ కు చెందిన కైపు బాబు గురువారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు అదేవిధంగా 1994 సం,,లో సర్వే నంబర్ 1769/1 లోని 363 ప్లాట్ కు 3 సెంట్ల స్థలం ఓదెల అనురాధ అను మహిళ పేరుతో కేటాయించడం జరిగింది అన్నారు దానిని అన్నపురెడ్డి వెంకటలక్ష్మమ్మ ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ 2007 సంవత్సరంలో రెండు అనుబంధ పొరాలను ఒక్కొక్కటి రెండు సెంట్లుగా విభజించి మొత్తం నాలుగు సెంట్ల ప్లాటుగా నకిలీ అనుబంధ పొరాలను సృష్టించిందనీ అంతేకాకుండా పక్కనగల 365 ప్లాటు కొనుగోలు చేసిన కైపు బాబు అను నా స్థలాన్ని ఆక్రమించాల్సినే ఉద్దేశంతో జెసిబి తీసుకొని వచ్చి దౌర్జన్యంగా మాపై దాడి చేస్తున్నదని ఆయన వాపోయారు కావున ప్రభుత్వ అధికారులు ఈమె అనేక రకాలుగా లబ్ది పొందిన మంజూరులపై, మరియు ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ, ప్రభుత్వం నుండి అక్రమంగా లబ్ది పొందిన స్థలాలను తొలగించి ఆమెపై సివిల్ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేసి పేదవారమైన మాకు న్యాయం చేస్తారని పత్రిక ముఖంగా రెవెన్యూ మరియు పోలీసు అధికారులను మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను అని ఆయన కోరారు

# రైతులు ఆదర్యపడొద్దు- ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచన



నేరడిగొండ,జూన్ 04, (విజన్ ఆంధ్ర) : వానకు తడిసింది ధాన్యం మాత్రమే.రైతు ఆశలు కాదు. ప్రతి గింజ కొనుగోలు అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం అని, రైతు కష్టానికి ప్రకృతి అడ్డొచ్చినా, ప్రభుత్వం అండగా నిలవాలి. తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేయించడం మా బాధ్యత అని,పొలంలో రైతు కన్నీరు కారకుండా, కొనుగోలు కేంద్రంలో రైతు తలవంచకుండా ప్రతి ధాన్యపు గింజకు న్యాయం జరిగేలా కృషి చేస్తాను...అని రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది, గ్రామం బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతు నష్టపోకుండా ప్రతి అడుగులో అండగా ఉంటాం అని అకాల వర్షాలు రైతు కష్టాన్ని తుడిచేయవు... రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు కల్పించే వరకు రైతుల తరపున నా పోరాటం కొనసాగుతుంది అని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు.

# సింగరేణి కుంభకోణాలను కప్పిపుచ్చేందుకే బాల్క సుమన్‌పై అక్రమ అరెస్టులు

**- రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర ధ్వజం**

**- ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చేస్తామన్న రేవంత్ రెడ్డిపై ఎందుకు చర్యలు లేవు?**

**- సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం.. రూ. 1600 కోట్ల గోల్‌మాల్‌పై కేంద్రం, సీఎం సమాధానం చెప్పాలి**

**- చంచల్‌గూడ జైలులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, సింగరేణి సంస్థలో జరుగుతున్న వేల కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణాలను ప్రజల దృష్టి నుంచి మళ్లించేందుకే మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌ను అక్రమ కేసులతో జైలులో పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం చంచల్‌గూడ జైలులో ఉన్న బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలతో కలిసి ఆయన ములాకత్ అయ్యారు. అనంతరం జైలు వెలుపల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రభుత్వ అక్రమాలకు, జైలు శిక్షలకు బీఆర్ఎస్ భయపడే ప్రసక్తే లేదని, సింగరేణి కార్మికుల పొట్టగొడుతున్న కాంగ్రెస్ సర్కార్‌ను గల్లా పట్టి నిలదీస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడిన ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు:

**వేల కోట్ల కుంభకోణాలను బయటపెడుతున్నందుకే కక్షసాధింపు**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జరుగుతున్న భారీ కుంభకోణాలను బీఆర్ఎస్ పార్టీ ఆధారాలతో సహా బయటపెడుతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కనుసన్నల్లో 'సైట్ విజిటేషన్ సర్టిఫికేట్' పేరిట జరిగిన రూ. 15,000 కోట్ల కుంభకోణాన్ని బీఆర్ఎస్ బహిర్గతం చేసిందన్నారు. అలాగే, సోలార్ టెండర్లలో జరిగిన వందల కోట్ల అక్రమాలను బీఆర్ఎస్ నేత హరీష్ రావు బయటపెట్టారని గుర్తుచేశారు. నైనీ బొగ్గు టెండర్ వ్యవహారంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి మధ్య వాటాలు కుదరక, చివరకు మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేసే వరకు వెళ్లారని, ఆ తర్వాత సదరు టెండర్‌ను రద్దు చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు.

**సింగరేణి కార్మికుల పొట్టగొడుతున్న కాంగ్రెస్ సర్కార్**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సమావేశంలో సింగరేణి సంస్థలో జరుగుతున్న అన్యాయాలపై బాల్క సుమన్ కార్మికుల పక్షాన నిలబడి గళమెత్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో మెడికల్ ఇన్వాలిడేషన్ బోర్డు ద్వారా 19 వేల వారసత్వ ఉద్యోగాలు ఇస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలుగా బోర్డు మీటింగులు పెట్టకుండా వేలాది మంది కార్మిక బిడ్డలకు అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. పైగా గతంలో ఇచ్చిన 19 వేల ఉద్యోగాలపై విజిలెన్స్ ఎంక్వైరీ జరిపిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించి కార్మికుల్లో కలవరం రేపారని మండిపడ్డారు. కార్మికుల ఆక్రోశాన్ని చూసి చలించిపోయిన బాల్క సుమన్ మాట్లాడిన మాటలను వక్రీకరించి, సింగరేణిలో జరుగుతున్న అసలు దోపిడీని కప్పిపుచ్చడానికే ఆయనపై అక్రమంగా పీడీపీపీ యాక్ట్ కింద కేసులు పెట్టి జైలుకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల అతి ఉత్సాహాన్ని మెజిస్ట్రేట్ కోర్టు కూడా మందలించి, సదరు సెక్షన్లను తొలగించిందని గుర్తుచేశారు.

**కాంగ్రెస్ వాళ్లకో నీతి.. బీఆర్ఎస్ నేతలకో నీతా?**

ప్రభుత్వ ద్వంద్వ నీతిని ఎండగడుతూ కేటీఆర్ కొన్ని కీలక ప్రశ్నలు సంధించారు:

గతంలో మల్కాజ్‌గిరి ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి.. ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన 'ప్రగతి భవన్'ను బాంబులు పెట్టి పేల్చేసినా తప్పులేదు అన్నప్పుడు అప్పటి ప్రభుత్వం ఎందుకు జైల్లో పెట్టలేదు? ఆయన శిక్షార్హుడు కాదా?

హైదరాబాద్ పాతబస్తీపై 'సర్జికల్ స్ట్రైక్' చేస్తామన్న ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఎందుకు చర్యలు లేవు? బాల్క సుమన్‌పై పెట్టిన సెక్షన్లు ఆయనకు వర్తించవా? సిద్దిపేటలో హరీష్ రావు క్యాంప్ ఆఫీస్ మీద దాడి చేసి, 'పెట్రోల్ పోసి తగలబెడతా' అన్న కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావుపై, అలాగే ఒక కంపెనీని తగలబెడతానన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై చట్టం ఎందుకు చర్యలు తీసుకోలేదు?

**రూ. 1600 కోట్ల బొగ్గు గోల్‌మాల్‌పై కేంద్రానికి లేఖ**

సింగరేణిలో బడా బాబుల ఆధ్వర్యంలో మైనింగ్ చేయని బొగ్గును చేసినట్టుగా రికార్డులు సృష్టించి రూ. 1,600 కోట్ల మేర గోల్‌మాల్ చేశారని, 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందని కేటీఆర్ ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం దీనిపై ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ భారీ స్కామ్‌పై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి రేపే సమగ్రమైన లేఖ రాస్తానని ఆయన ప్రకటించారు. ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు.

నాకు జైళ్లు కొత్త కాదు.. కార్మికుల కోసం కొట్లాడండి

ములాకత్‌లో బాల్క సుమన్ ఎంతో ధైర్యంగా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. "నా గురించి ఎవరూ బాధపడొద్దు, నాకు జైళ్లు, కేసులు కొత్త కాదు. ఉద్యమ కాలంలోనే నాపై 220 కేసులు పెట్టారు. మంచిర్యాల, ఆదిలాబాద్, రామగుండం ప్రాంతాల్లో సింగరేణి కార్మికులు తీవ్ర ఆక్రోశంలో ఉన్నారు. నాకంటే వారి సమస్యల మీదే దృష్టి పెట్టండి, వారి కోసం పోరాడండి" అని సుమన్ తమతో అన్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. నిజం నిగ్గుతేలే వరకు సుమన్‌ను మరో వారం కాదు కదా నెల రోజులు జైల్లో ఉంచినా బీఆర్ఎస్ భయపడదని, కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను, సింగరేణి దోపిడీని వీధిన పడేసే వరకు విశ్రమించేది లేదని కేటీఆర్ ద్వారా స్పష్టం చేశారు.

### ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో దిగ్విజయంగా

# 'రూ. 5 కే భోజనం'..

**- మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డిని సన్మానించిన ఇస్కాన్ ప్రణవానంద దాస్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 04,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో జొన్న రైతుల సౌకర్యార్థం వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో మరియు ఇస్కాన్ సొసైటీ సహకారంతో గత నెల 18 న ప్రారంభించిన 'రూ. 5 కే మధ్యాహ్న భోజన' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. యార్డుకు వచ్చే అన్నదాతలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఇస్కాన్ సొసైటీ ప్రభువు శ్రీ ప్రణవానంద్ దాస్ మార్కెట్ యార్డును సందర్శించి భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇస్కాన్ ద్వారా రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రభువు గారికి మార్కెట్ కమిటీ పక్షాన, రైతుల పక్షాన శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి ఆశీర్వదించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన

విజన్ ఆంధ్ర జూన్ 6 వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం తండాలో పంట అవశేషాలను కాల్చవద్దని వాటి వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దాకేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మండల వ్యవసాయ పంట అవశేషాలు కాల్చడం వల్ల గాలి కాలుష్యం పెరుగుతుందన్నారు. భూసారం తగ్గుతుందని భూమిలోని సూక్ష్మ జీవులు నశిస్తాయని, పొగ కారణంగా అనారోగ్య సమస్యలు ప్రమాదాలు జరుగుతాయి అన్నారు. కార్బన్డయాక్సైడ్ ఇలాంటి హానికర వాయువులు విడుదలవుతాయి అన్నారు. పంట అవశేషాలను పంట అవశేషాలను కాల్చితే 5000 నుంచి 25 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని రైతులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏ ఈ ఓ పృథ్వి ఏఎస్ఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

## పట్టణ ప్రణాళిక లో అన్ని వార్డులను అభివృద్ధి చేయాలి :ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా జూన్ 04 (విజన్ ఆంధ్ర ) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అధికారులు,ప్రజాప్రతినిధులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించి,తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ పరిశుభ్రత పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి,ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకానికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ లు అప్పం కిషన్ పుల్లూరి మాధవరావు కాంగ్రెస్ నాయకులు చైర్మన్ బుర్ర కొమురయ్య పాల్గొన్నారు.

# బెల్లంపల్లి లో వార్డు సభలు

**ప్రజాపాలన -- 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమాలు**

బెల్లంపల్లి జూన్ 04 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన -- 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం బెల్లంపల్లి పట్టణ పరిధిలో 01, 07, 10, 17, 19, 22, 25, 32, 34 వార్డులలో సభలు నిర్వహించారు

ఈ కార్యక్రమానికి డిసిపి భాస్కర్, మున్సిపల్ చైర్పర్సన్ దావా స్వాతి, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, ఎసిపి కిరణ్, వైస్ చైర్మన్ రాగంశెట్టి సతీష్ హరయ్యారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు.

డ్రగ్స్ వ్యసనంపై యువత అప్రమత్తంగా ఉండాలని, సమాజం కలిసి నివారణ చర్యలకు సహకరించాలని పిలుపునిచ్చారు.

చైర్ పర్సన్ మాట్లాడుతు పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అలాగే ఇంటి వద్ద




ఉత్పత్తి అయ్యే చెత్తను తడి, పొడి, పారిశుధ్య, హానికారక చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త వేయరాదని స్పష్టం చేశారు.

మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ఇది పూర్తిగా కుళ్లిపోవడానికి 400--500 సంవత్సరాలు పడుతుందని, కాబట్టి ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ హరిత బెల్లంపల్లి నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కోరారు.

ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు దావ రమేష్, మున్సిపల్ అధికారులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గోదాం నిర్మాణంతో స్థానిక యువతకు ఉపాధి

**-- 15 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన**

**-- బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన...**

కారేపల్లి జూన్ 4 (విజన్ ఆంధ్ర) : గుట్ట కింద గుంపు గ్రామ పంచాయతీ పరిధిలో గంగాదేవి గుట్టపై గోదాం నిర్మాణం చేపట్టడంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాక, పంచాయతీ అభివృద్ధి పథంలో పైనిస్తున్నని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.గురువారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్ ల చేతుల మీదుగా 15 వేల మెట్రిక్ టన్నుల మార్కెటింగ్ శాఖ గోదాం నిర్మాణంకు శంకుస్థాపన చేపట్టారు.అనంతరం గుట్టకిందిగుంపుగ్రామపంచాయతీలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గుట్ట కింద గుంపు పంచాయతీ పరిధిలో నిర్మించే గోదాం స్థానికులకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా,పంచాయితీ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.ఫారెస్ట్ పరిధిలో పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి విద్యుత్తు నీటి సౌకర్యాన్నీ పొందే క్రమంలో అధికారులు రైతులకు సహకరించాలని అన్నారు.పట్టాల పరిధిలో లేని రైతులు తమ భూమిని కాపాడుకుంటూ మునగడ సాగించాలని అన్నారు.కారేపల్లి మండలానికి నూతనంగా వ్యవసాయ మార్కెట్ మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలను భద్రపరచుకునేందుకు గోదాములు లేక అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లుతుందని గ్రహించి రైతులను ఆదుకోవాలని సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సుమారు 50 నుండి 60 గోదాములను ఏర్పాటు చేయాలని తలచిందని,అందులో భాగంగానే సింగరేణి మండల పరిధిలో అధిక మోతాదులో పంటల దిగుబడి ఉన్నందున గోదాం నిర్మాణానికి ప్రభుత్వం సహకరించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటూ,గోదాం నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అన్నారు. సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... తమకు దక్కలేదనో, కాంట్రాక్టర్ తమ వాడు కాదని పనులను అడ్డగించడం అభివృద్ధిని అడ్డుకోవడమేనని, ఇక్కడ గోదాం నిర్మాణం చేపడితే ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.తదుపరి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.పొలంపల్లి గ్రామపంచాయితీ పరిధిలోపోలంపల్లి నుండి కోటిలింగాల శివాలయం వరకు 2 కోట్ల 70 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో రవీంద్రప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ డీఈ రమేష్,ఏఈ వెంకన్న,నాయకులు రామ్మూర్తి నాయక్,పర్సా ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు,అడ్డగోడ ఐలయ్య,సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్,,సర్పంచ్ లు ఉండం రాఘవులు,మెదరి ప్రతాప్,హీరాలాల్, హేమలత,మేదరి రాజా,భీముడుఫారెస్ట్ రేంజర్,సీఐ సాగర్,ఎస్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు

## కొడకండ్ల వైకుంఠం

# –ఉదయమ్మ స్మారక క్రికెట్ టోర్నీ

బెల్లంపల్లి, జూన్ 4 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ గ్రౌండ్లో కొడకండ్ల వైకుంఠం--ఉదయమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను గురువారం

టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, ఏసీపీ కిరణ్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నియోజకవర్గంలో ఇలాంటి క్రీడా పోటీలను మరింతగా నిర్వహించాలని, స్థానిక యువత క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్ నిర్వాహకుడు రఘు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఇమ్రాన్తో పాటు వారి బృందాన్ని అభినందించారు.



ప్రారంభ మ్యాచ్లో హాజీపూర్ పోలీస్ బెటాలియన్ జట్టు, పెద్దపల్లి జట్టు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవెండి గ్రామసభలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 4 (విజన్ ఆంధ్ర ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రత్యేక గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ సీఈఓ నాగలక్ష్మి ఇరవెండి గ్రామపంచాయతీ కార్యాలయంలో గౌరవ సర్పంచ్ గుండి బాబు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) నాగలక్ష్మిముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ సూచించారు. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఆమె అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమాల్ రెడ్డిమాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణఏసీడీపీఓ, సీడీపీఓ, వ్యవసాయ శాఖ అధికారులు, వీఆర్వో, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, మిషన్ భగీరథ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**- తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి**

చేవెళ్ల, జూన్ 04 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల విజయానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డులో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం సందర్భంగా గురువారం వార్డు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వనమహోత్సవం విజయవంతం చేయడం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదల నిర్వహణ, ప్రజల భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, 3వ వార్డు కౌన్సిలర్ కరికె మీనాక్షిసత్యనారాయణ, మాజీ ఎంపిటిసి చంద్రయ్య, మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి, వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కులవృత్తుల అభ్యున్నతికి అండగా ఉంటా

## స్వర్ణకారుల సమస్యలపై వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, జూన్ 4 (విజన్ ఆంధ్ర): కులవృత్తుల అభ్యున్నతికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండల స్వర్ణకార సంఘం నూతన కమిటీ సభ్యులు గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించిందన్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవనోపాధి బలోపేతానికి కృషి చేసిందని తెలిపారు. కులవృత్తుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. గత 12 ఏళ్లుగా స్వర్ణకారులతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేశామని, భవిష్యత్తులోనూ కులవృత్తుల అభ్యున్నతికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

స్వర్ణకార సంఘం ప్రతినిధులు తమ వృత్తికి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏవీ శేషాచారి, స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడు చొల్లేటి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి ఎస్. నారాయణ చారి, కోశాధికారి శ్రీరామోజు మురళీధర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వెంకటరామయ్య చారి, సలహాదారు గుండవెల్లి నాగేశ్వర్ చారి, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ చారి, ఉప సంయుక్త కార్యదర్శి కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు

కారేపల్లి,జూన్ 4(విజన్ ఆంధ్ర) తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు.స్థానికుల వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గాంధీనగర్ గ్రామంలో గురువారం ఉదయం కొడెం లక్ష్మి నర్సు గుండెపోటుతో మరణించగా కొడుకు లేకపోవడంతో కూతురు కోడం రాని వుట్టెడు దుఃఖంతో తండ్రికి తలకొరివి పెట్టింది. చిన్నతనంలోనే తల్లి(పద్మ) మరణించడంతో ఇప్పుడు తండ్రి కూడా మరణించడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి ఇద్దరు కూతుర్లను కష్టపడి చదివించి పెద్ద కూతురు స్వాతి ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ చిన్న కూతురు రాణి పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నది.దీంతో ఆ కుటుంబంలో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రత కోసం ప్రజలు భాగస్వాములు కావాలి

**- హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1,10,12,14,20 వార్డులలో వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. 14 వ వార్డు సభకు ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు సభలు నిర్వహించిన అనంతరం రోడ్లు శుభ్రపరచడం, డ్రైనేజీలు క్లీన్ చేయడం, స్ప్రే చేయించడం, బ్లీచింగ్ చల్లించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రత కోసం భాగస్వాములు కావాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని,వార్డు సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ , వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష,సావుల మంజుల, కేశవేని రమేష్, మున్సిపల్ అధికారులు, జవాన్ లు మెప్మా రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# పేరువంచ లో గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ నిర్మల

కల్లూరు,జూన్ 04(విజన్ ఆంధ్ర ) 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా పేరువంచ గ్రామ పంచాయితీ లో గ్రామ సభ నిర్వహించిన పంచాయితి సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి.

ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ

పేరుపంచ నుండి కుప్పేనగుంట్ల బి.టీ రోడ్డు 7 కోట్లు,850 ఇళ్లకి ఉచిత విద్యుత్,76 లక్షల సీసీ రోడ్లు పోయడం జరిగిందని అలాగే ఆడబిడ్డలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం,గ్రామం లో నీటి అవసరాలకు 5 లక్షల బోర్లు,

10 లక్షలతో డ్వాక్రా మహిళలకు భవనం మంజూరు అయ్యిందని అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కింద 15 లక్షల రూపాయలతో స్కూల్ అభివృద్ధి చెయ్యడం జరిగిందని,ఉపాధి హామీ ద్వారా క్యాటిల్ షెడ్స్,హై స్కూల్ లో సైన్స్ ల్యాబ్ సుమారుగా 13.50 లక్షలు,

గ్రామం లో ప్రస్తుతానికి 76 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు,మొదటి విడత గా 30 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా అట్టి ఇళ్ళు వివిధ దశల లో ఉన్నాయి, రెండు లక్షల రైతు రుణమాఫీ కింద గ్రామం లో 529 కుటుంబాలకి లబ్ది జరిగిందని ,

సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు,

8 మందికీ సీఎం సహాయ నిధి నుండి వైద్యం కోరకు యల్.వో.సి లు, రైతులు పండించిన సన్న వడ్ల కి బోనస్ 978 మంది రైతులకు లబ్ది జరిగింది అని, అతి త్వరలో మరో 15 నుండి 20 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అవుతాయని ఆమె అన్నారు.

నిరుపేద కుటుంబాలకి రేషన్ కార్డులు 380 కుటుంబాలకి, అతి త్వరలో గ్రామం లో అర్హులైన వారందరికి చేయూత పెన్షన్లు అంది స్తామని ఆమె తెలిపారు. ఇవన్నీ అభివృద్ధి పనులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ఆధ్వర్యంలో పేరువంచ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు పేరువంచ గ్రామం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పంచాయితీ రాజ్ శాఖ, వెటర్నరీ శాఖ,పంచాయితీ కార్యదర్శి కందాల రాజు, ఎ.ఈ.వో,ఇరిగేషన్ శాఖ అధికారి, రెవిన్యూ శాఖ సిబ్బంది,ఏ.యన్.యం,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసర మోహన్ రెడ్డి, పరిమి భరత్ కుమార్,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,పంచాయితీ వార్డు నెంబర్ బడుగు వెంకటేశ్వర్ రావు, కొండపల్లి మురళి,పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాలనీ లో త్రాగు నీటి సమస్య పరిష్కరించండి



కల్లూరు, జూన్ 04(విజన్ అంధ్ర ) మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ ఎన్టీఆర్ కాలనీ లో త్రాగు నీటి సమస్య తో కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఎన్టీఆర్ కాలనీ లో ఉన్న అంగన్వాడీ స్కూల్ వద్ద ఉన్న చేతి పంపు నీటిని రూరల్ వాటర్ సప్లై వారు నీటి పరీక్షలు నిర్వహించి అట్టి నీటిని త్రాగు నీటి కోసం వినియోగించ వద్దు అని తెలిపారు.కానీ అక్కడ వేరే చేతి పంపు త్రాగు నీటికి ఉపయోగ పడే విధంగా లేనందున అంగన్వాడీ స్కూల్ లో ఉన్న నీటినే త్రాగు నీటి కోసం వినయోగిస్తున్నట్టు అక్కడ ప్రజలు తెలిపారు.ప్రజా పాలనా లో 99 రోజుల కార్యచరణ లో భాగంగా గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రములో ఎన్టీఆర్ కాలనీ లో త్రాగు నీటి బోరు వేయించి అక్కడ ప్రజల దాహార్తి తీర్చాలని గ్రామ పంచాయితీ సర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి కందాల రాజులకి దరఖాస్తూ ఇచ్చిన సుమన్.

ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు,గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యమే ప్రాధాన్యం..

## సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందిస్తాం

## - 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్

చేవెళ్ల, జూన్ 04 (విజన్ ఆంధ్ర): వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరిస్తామని 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ నుంచి షాబాద్ చౌరస్తాకు వెళ్లే మార్గంలో బుధవారం కురిసిన వర్షానికి భారీ వేప చెట్టు విరిగి రోడ్డుపై పడింది. దీంతో స్థానికుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ తక్షణమే స్పందించి జేసీబీ సహాయంతో రోడ్డుపై పడిన చెట్టును తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెట్టు తొలగింపుతో మార్గం తిరిగి అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని గ్రామసభలో ఆత్మహత్యాయత్నం



కాటారం, జూన్ 4 (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఓ వ్యక్తి గ్రామసభలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఉదంతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుండ్రాతు పల్లి గ్రామపంచాయతీలో గురువారం చోటుచేసుకుంది. ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తిని గ్రామస్తులు అడ్డుకొని కాపాడారు. స్థానికుల కథనం ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు జాబితాలో తన పేరు లేకపోవడంతో మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కావాలనే కొందరు నాయకులు, అధికారులు తన పేరును జాబితా నుంచి తొలగించారని పెట్రోల్ పోసుకున్న వ్యక్తి నగునూరు శ్రీనివాస్ వాపోయాడు. ప్రాణాపాయం నుంచి బయట పడిన ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ప్రజా పాలన -- ప్రగతిప్రణాళిక కార్యక్రమం

ఎంపీడీవో క్రాంతికుమార్

పెద్ద శంకరంపేట్: జూన్ 4: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా, పెద్ద శంకరంపేట్ మండలం మక్తా లక్ష్మాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించబడింది.

గ్రామ సభలో వర్షాకాల సంసిద్ధత, తాగునీటి సరఫరా, గ్రామ పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, హరితహారం, పల్లె ప్రగతి కార్యక్రమాల గ్రామాభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి కుమార్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, పరిశుభ్రత, పచ్చదనం, తాగునీటి సదుపాయాలు ప్రజల సమస్యపరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు కార్యక్రమంలో



చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

గ్రామ ప్రజలు తెలియజేసిన సమస్యలు, సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అకుల శ్రీనివాస్, ఏపీఓ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత గ్రామంగా తాడిచర్లను తీర్చిదిద్దుదాం

## - ట్రాఫిక్ నిబంధనలు, వర్షాకాల సన్నద్ధతపై గ్రామసభలో అవగాహన

మల్హార్ , జూన్ 04 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీలో ప్రజపాలన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే వర్షాకాల సన్నద్ధత, గ్రామంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ ప్రాధాన్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సమాజంలో పెను సవాలుగా మారిన డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రతకు సంబంధించిన ట్రాఫిక్ నిబంధనలు, ప్రస్తుత సీజన్‌కు తగ్గట్టు వ్యవసాయ పద్ధతులు మరియు ఇతర ముఖ్యమైన సామాజిక అంశాలపై అధికారులచే విస్తృత అవగాహన సదస్సు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. రవి కుమార్, ఎంపీడీవో క్రాంతికుమార్, కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2 రాజన్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీజ, ఐకేపీ ఏపిఎం, ఇరిగేషన్ డిఈ, ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం రవాణా పారదర్శకంగా జరగాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

కాటారం, జూన్ 4 (విజన్ ఆంధ్ర): రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం తూకం, నిల్వ , రవాణా ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. గురువారం కాటారం మండలంలోని ఏఎంసి గోదాం, రుద్ర కాటన్ మిల్లు, మీనాక్షి జిన్నింగ్ మిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. ధాన్యం దిగుమతి సమయంలో ఎలాంటి ఆలస్యం జరుగకుండా సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత ఇన్‌చార్జ్‌లకు దిశానిర్దేశం చేశారు. . గోదాంలలో సరైన వసతులు కల్పించడం, తగిన భద్రతా చర్యలు తీసుకోవడం, ధాన్యం నాణ్యతను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి ఆదాయం వచ్చే పంటలను వేయాలి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా జూన్ 04 (విజన్ ఆంధ్ర ) పంట మార్పిడి చాలా అవసరమని సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి ఆదాయం వచ్చే పంటల సాగుకు రైతులు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ తెలిపారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఘనపురం మండలం మైలారంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంతో 60 ఎకరాలలో పంటలు కాలిపోయాయని, నలుగురు మనుషులు కూడా మరణించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను గ్రామ సభలో తెలియజేస్తే సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. చెరువు మట్టిని రైతులు పంట పొలాలకు తీసుకునేలా అవకాశం కల్పించాలని తెలిపారు. పంటలు వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో రసాయనాలు చనిపోతున్నాయని, రసాయనం తగ్గిపోవడం వల్ల భూమికి నష్టం జరిగి దిగుబడి తక్కువ వస్తుందని రైతులు వ్యర్దాలు కాల్చోద్దని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి సూచించారు. పాఠశాలలు పున:ప్రారంభం విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి ఒక మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పాఠశాలలోనే విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పిల్లలను ప్రయోజకులను చేయాలని తల్లిదండ్రుల ఆశ ఉంటుందని ఉద్దేశంతో ప్రభుత్వం గురుకులాలను పటిష్టం చేసి నాణ్యమైన ఆహారం విద్య అందించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా సాగుచేస్తున్న భూములకు పట్టాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వాళ్ళందరికీ పట్టాలింపించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచులకు సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఇంటిలో మొక్కలు నాటి బాధ్యతగా పెంచాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీగా ఉన్న ప్రదేశంలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలు ఆదాయం పెంచుకుని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి ద్వారా అర్హులకు పట్టాలు జారీచేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 8 వేల ఎకరాలలో సర్వే జరుగుతుందని, సర్వే తదుపరి పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 200 కోట్లతో 40 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు పరిశ్రమలు, గోదాములు నిర్మాణానికి ముందుకు రావాలని సూచించారు. 50 కోట్లతో 20 వేల సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. 500 కోట్లతో బైపాస్ రోడ్డు, చెల్పూర్ నుండి గూడేప్పాడు వరకు 4 వరుసల రహదారి అభివృద్ధి చేయనట్లు తెలిపారు. గణపురం రిజర్వాయర్ పంట కాలువలు మరమ్మత్తులకు 32 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.



## బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి సత్కారం...

బోధన్, జూన్ 04(విజన్ ఆంధ్ర) : బోధన్ రూరల్ ఎస్సైగా ఉత్తమ సేవలు అందించి బదిలీపై వెళుతున్న ఎస్సై మచ్చేందర్ రెడ్డి ని గురువారం సాలూర మండలం జాడి జమాల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రూరల్ సీఐ విజయ్ బాబు తో కలిసి పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించిన ఎస్సైని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ శాఖలో మంచి పదోన్నతులు పొంది ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్ రాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ ఆరోగ్యరాజు, కే. బాలరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ విఠల్, మజార్, కౌటిల్య లు ఉన్నారు.

## అగ్ని ప్రమాదనికి గురి అయినా జమాయిల్ తోట



కల్లూరు, జూన్ 04(విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ పరిధి ఎల్లంకి ఎస్టేట్ సమీపం లో జామాయిల్ తోటలో ఆకస్మికంగా అగ్ని ప్రమాదం. గాలి వాటానికి పెద్ద ఎత్తున ఎగిసిపడిన మంటలు. బయ భ్రాంతులకు గురి అయిన స్థానికులు. హుటా హుటీనా పరుగులు అందుబాటులో ఉన్న నీళ్లతో మంటలను అర్పడానికి ప్రయత్నించిన యువకులు, పెద్దలు.సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధికారులను,ప్రజా ప్రతినిధులను పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసి ఎలాంటి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా మంటలను అదుపులోకి తీసుకురావాలని ఆదేశాలుజారీ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న మున్సిపల్ చెర్మన్ ఫైర్ స్టేషన్ కి సమాచారం అందిచి మున్సిపల్ లో ఉన్న ట్యాంకర్ ల సహాయం తో మంటలను అదుపులోకి తీస్కొని వచ్చారు.సమీపాన ఉన్న రైస్ మిల్లులకు నివాస గృహాలకు తప్పిన పెను ప్రమాదం. మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ తో పాటుగా ప్రజా పతినిధులు,కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చౌటకూర్‌లో ప్రత్యేక గ్రామసభ

### - పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం: అడిషనల్ కలెక్టర్ పాండు



చౌటకూర్ జూన్ 04 (విజన్ ఆంధ్ర):- మండల కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు సంగారెడ్డి జిల్లా లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ శ్రీ పాండు ముఖ్య అతిథిగా హాజరై గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజారోగ్యం అంశాలపై గ్రామస్తులకు మరియు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించి పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను (వాటర్ స్టాగ్నేషన్ పాయింట్లు) గుర్తించి వెంటనే గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వసంత కుమార్, ఎంపీడీవో కె. శంకర్, గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి, ఎంఈఓ అనురాధ, ఏపీఓ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ, వైద్యాధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి కొయ్యకాలు తగులబెడితే రూ. 5 వేల జరిమానా

### భూమిలోనే కలియదున్నాలి.. వ్యవసాయ అధికారి శ్రీజ



మల్హర్, జూన్ 4 విజన్ ఆంధ్ర: వరి కోతల అనంతరం పొలాల్లో కొయ్యకాల్ని తగులబెట్టడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘిస్తే రూ. 5,000 జరిమానా విధిస్తామని మల్హర్ రావు మండల వ్యవసాయ అధికారి బొల్లపెల్లి శ్రీజ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు.మంటల వేడికి నేలలోని నత్రజని, ఫాస్పరస్ వంటి ముఖ్య పోషకాలతో పాటు మిత్ర పురుగులు నశిస్తాయని, ఫలితంగా దిగుబడి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ కాలుష్యంతో పాటు ఒక్కోసారి ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదముందన్నారు.అదే వ్యర్థాలను భూమిలోనే కలియదున్నితే సేంద్రియ కర్బన శాతం పెరిగి, దిగుబడి 5 నుంచి 10 శాతం పెరుగుతుందని తెలిపారు. దున్నే ముందు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్పి) చల్లితే, అవశేషాలు రెండు వారాల్లోనే కుళ్ళిపోయి మేలైన సేంద్రియ ఎరువుగా మారుతాయన్నారు. దీనివల్ల రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందని, రైతులు ఈ సూచనలు పాటించాలని కోరారు.

# స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి సమష్టి కృషి అవసరం

### - చేవెళ్ల తహసీల్దార్ బి. కృష్ణయ్య



చేవెళ్ల, జూన్ 04 (విజన్ ఆంధ్ర): గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని చేవెళ్ల తహసీల్దార్ బి. కృష్ణయ్య అన్నారు. స్వచ్ఛ గ్రామీణ్ 2.0 కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘన వ్యర్థాల నిర్వహణపై నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి గ్రామంలో శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాల నిర్వహణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. చెత్తరహిత - స్వచ్ఛ గ్రామంగా అంతారాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్పోల్ గ్రామసభలో పారిశుధ్యం, గ్రామ భద్రతపై చర్చ



చౌటకూర్ జూన్ 04 ( విజన్ ఆంధ్ర ):-మండలం కోర్పోల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తడి-పొడి చెత్త సేకరణ, గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య కార్మికులకు సహకరించాలని సర్పంచ్ సునీత పిలుపునిచ్చారు.మోరీల్లో ప్లాస్టిక్, గాజు సీసాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని కుమ్మరి మాచేందర్ హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులకు తక్షణం జీవిత బీమా కల్పించాలని ఉప సర్పంచ్ ప్రవీణ్ అప్పా సూచించగా, వారికి నిత్యావసర వస్తువులను కాసల స్వప్న, బోయినీ మీనా అందజేశారు. గ్రామ ప్రధాన కూడలిలో ఈ నెలలో 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు మన్నే అరుణ్ కుమార్ తెలిపారు. పిల్లలకు ఒత్తిడి లేని, తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేని విద్య అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా మమత సూచించారు. గతంలో అమలు చేసిన మద్యపాన నిషేధాన్ని మరింత కఠినంగా అమలు చేసి జరిమానాలు విధించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లేశం, ఏఈఓ నాగసాయి, వార్డు సభ్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాడిచెర్ల పాత ఎస్సీ కాలనీలో ఇండ్లలోకి మురుగునీరు

### - మోరీలలో నిండిన చెత్త.. పట్టించుకోని అధికారులు

మల్హర్, జూన్ 04 విజన్ ఆంధ్ర మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ పరిధిలోని పాత ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రరూపం దాల్చింది. కాలనీలోని మురుగు కాల్వలలో వేసిన మోరీల కారణంగా నీరు ముందుకు సాగడం లేదు. దీనికి తోడు కాల్వలలో పెద్ద ఎత్తున చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిళ్లు వచ్చి జమ కావడంతో మురుగునీరు పూర్తిగా నిలిచిపోయింది.దీంతో మురుగునీరంతా వెనక్కి తన్ని స్థానికుల ఇండ్లలోకి చేరుతోంది. ఇండ్ల చుట్టూ, లోపలికి వస్తున్న వాసన నీటి వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు, ఈగలు పెరిగిపోయి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా తాడిచర్ల గ్రామ పంచాయతీ సిబ్బంది, సర్పంచ్ స్పందించి, తక్షణమే ఈ మురుగు కాల్వలను శుభ్రం చేయించి సమస్యను తొందరగా పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఎఫ్ ఎస్ ఎస్ యాప్ ద్వారానే ఎరువులు కొనుగోలు చేయాలి:

వ్యవసాయ అధికారి చంద్రకళ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 4, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): శామీర్పేట్ మండలం అలియాబాద్ రైతువేదిక లో మండల ఎరువుల డీలర్ల కి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త ఎరువుల అమ్మకాల యాప్ ఎఫ్ ఎస్, అప్ మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో డీలర్స్ కి రైతులు కి వ్యవసాయ విస్తరణ అధికారులు కి ఈ కొత్త యాప్ మీద శిక్షణ ఇవ్వటం జరిగిందని తెలిపారు. తెలంగాణ లో ఎఫ్ ఎస్ ఎస్ అప్ ని మేడ్చల్ మల్కాజ్గిరి , రంగారెడ్డి జిల్లా లో అమలు అవుతుంది అనీ, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ, రైతులు అందరూ ఈ కొత్త యాప్ ద్వారా నే అన్ని రకాల ఎరువులు కొనుగోలు చేయాలి అని వివరించారు. ఇందులో శామీర్పేట్ వ్యవసాయ అధికారి రమేష్, దుండిగల్ వ్యవసాయ అధికారి యాదగిరి, బాలానగర్ వ్యవసాయ అధికారి సాయి రమేష్, ఉప్పల్ వ్యవసాయ ఆధికారి కృపాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్ కుమార్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## స్వచ్ఛత మనందరి బాధ్యత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇద్దాం

### దమ్మపేట శ్రమదానంలో పాల్గొన్న అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవికుమార్

దమ్మపేట, జూన్ 04 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 పురస్కరించుకొని ముందస్తుగా గురువారం దమ్మపేట మండల కేంద్రంలో అడిషనల్ డి.ఆర్.డి.ఓ రవికుమార్, ఎం.పి.డి.వో రవీందర్ రెడ్డి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో వీధుల్లో పేరుకుపోయిన చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు అందరూ కలిసి శ్రమదానం చేసి తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా బంద్ చేసే చర్యలు చేపట్టాలని పాలకవర్గం సభ్యులకు తెలియజేశారు. తను 2020వ సంవత్సరం దమ్మపేటలో ఎం.పి.డి.ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేశాం అని గుర్తు చేశారు. నీటి సంరక్షణ కొరకు ఇంకుడు గుంతల నిర్మాణం పై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నర్సరీ మొక్కల పెంపకం అడిగి జూలై నెలలో మొక్కల పంపిణీ తో పాటు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, గ్రామస్తులు చిన్నశెట్టి చిట్టిబాబు, శంకరవర ఆయ్యప్ప, పగడాల గోపి, పంచాయతీ సిబ్బంది, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

## ఎస్ఐ ఉదయ్ కిరణ్




జన్నారం, జూన్ 04 (విజన్ ఆంధ్ర) : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు గురువారం రోజున మండలంలోని కలమడుగు గ్రామంలో ప్రజలకు సై బర్ నేరాలు, రోడ్డు భద్రత, తదితర అంశాలపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజురో జుకు వారి పద్ధతులను మార్చుకుంటూ ప్రజలను ఏదో విధంగా మోసం చేయాలని చూస్తున్నారని రకరకాల ప్రయత్నాలతో ప్రజాధనాన్ని దోచుకోవా లని చూస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఆయన తెలిపారు ప్రభుత్వ నియమ నిబం ధనల ప్రకారం ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని మత్తు పదార్థా లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆ యన సూచించారు ఈ విధంగా ప్రభుత్వ నిబంధన లను పాటించినట్లయితే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఐక్కయ్య, గ్రామ సర్పంచ్ బొంతల నా గమణి మల్లేష్, ఉపసర్పంచ్ లింగయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, పశువైద్యా ధికారి శ్రీకాంత్, కలమడుగు మాజీ సర్పంచ్ బొంత ల మల్లేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దొమ్మాట గ్రామంలో ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు ఘన సన్మానం

### అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

దౌల్తాబాద్,జూన్ 4 (విజన్ ఆంధ్ర) :

మండల పరిధిలోని దొమ్మాట గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఆర్మీ ఆఫీసర్లుగా ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మీ ఆఫీసర్లుగా ఎంపికైన అఖిల్, ప్రసాద్, రవీందర్లను గ్రామ ప్రజలు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే వారి తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ యువత ఆర్మీకి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని, మరింత మంది యువత దేశ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివర్లో జాతీయ జెండా గౌరవంతో కార్యక్రమాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఈదన్న సింహాచలం, ఎండి హైమద్ హుస్సేన్, కనగుల కనకయ్య, డి ఎల్లయ్య, ఎండి షబీర్, ఎండి సలీం, పెరిక ఎల్లం, అక్కమొల్ల స్వామి, కరికే శ్రీనివాస్, గొల్ల నర్సింలు, సింగం స్వామి, అంబాల పర్శ రాములు, పేర్ల భాస్కర్, పొగాకు శ్రీనివాస్, దప్పు పరశురాములు, డా. వాసుదేవ్ బుచ్చోళ్ళ నరసయ్య, బ్యాగరి పోచయ్య, బ్యాగరి నర్సింలు, నీలం రాములు, ఎండి కాసిం, బోర్రోల్ల స్వామి, పూసపల్లి బాలయ్య, బ్యాగరీ యాదయ్య, కత్తుల మల్లేశం, కత్తుల కనకరాజ్, భాషమైన రాజు, భాషమైన నరేష్ తదితరులు పాల్గొని యువ సైనికులను అభినందించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ యువత ఆర్మీకి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని, మరింత మంది యువత దేశ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివర్లో జాతీయ జెండా గౌరవంతో కార్యక్రమాన్ని ముగించారు.

# ప్రకృతి పరిరక్షణే భవిష్యత్‌కు భరోసా

### జన్నారం అటవీ ప్రాంతంలో విలేకరుల పర్యటన .

### -- అడవి సంపదను వివరించిన ఎఫ్‌డీఓ

దండేపల్లి, జూన్ 4:(, విజన్ ఆంధ్ర) ప్రజాపాలన ప్రణాళిక 2026. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా జన్నారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌ఎఫ్ రాంమోహన్ (ఎఫ్‌డీఓ) ఆధ్వర్యంలో గురువారం దండేపల్లి, జన్నారం మండలాల విలేకరులకు ప్రత్యేక అటవీ పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులను కావల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని అటవీ ప్రాంతాలకు తీసుకెళ్లి, అక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులు, జీవవైవిధ్య పరిరక్షణ చర్యలు, వన్యప్రాణుల సంరక్షణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా వివరించారు. అటవీ ప్రాంతం తెలంగాణకు ప్రకృతి ప్రసాదించిన అమూల్య సంపద అని ఎఫ్‌డీఓ పేర్కొన్నారు. కావల్ టైగర్ రిజర్వ్ దేశంలోనే ప్రత్యేకమైన జీవవైవిధ్య కేంద్రంగా గుర్తింపు పొందిందని తెలిపారు. పులులు, చిరుతలు, అడవి ఎద్దులు (గౌర్లు), ఎలుగుబంట్లు, అడవి కుక్కలు, వివిధ జాతుల జింకలతో పాటు అనేక అరుదైన వన్యప్రాణులకు ఈ అడవి ఆవాసంగా నిలుస్తోందన్నారు.

పక్షుల స్వర్గధామం

కావల్ అడవులు పక్షి ప్రేమికులకు స్వర్గధామమని పేర్కొన్న ఆయన, 300కు పైగా పక్షి జాతులు ఈ ప్రాంతంలో నమోదు అయ్యాయని చెప్పారు. శీతాకాలంలో హిమాలయ ప్రాంతాల నుంచి వలస పక్షులు ఇక్కడికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. గొల్లవాగు, జన్నారం, కాగజ్‌నగర్, ఖానాపూర్ ప్రాంతాలు పక్షుల వీక్షణకు అనువైన కేంద్రాలుగా ఉన్నాయని వివరించారు.

అడవిని ఎందుకు కాపాడుకోవాలి?

అడవులు కేవలం చెట్ల సముదాయం మాత్రమే కాదని, మానవ జీవనానికి ఆధారమైన సహజ వనరుల నిలయమని ఎఫ్‌డీఓ తెలిపారు. వర్షపాతం, భూగర్భ జలాల సంరక్షణ, వాతావరణ సమతుల్యత, జీవవైవిధ్య పరిరక్షణలో అడవుల పాత్ర కీలకమని వివరించారు. అడవులు నశిస్తే ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని, దాని ప్రభావం మానవ జీవితంపై తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.

జంతువులు -- పక్షులు -- మనిషి పరస్పర సంబంధం

అడవి జంతువులు, పక్షులు, మానవులు ప్రకృతి వ్యవస్థలో విడదీయరాని భాగాలని తెలిపారు. పక్షులు విత్తనాల వ్యాప్తికి, అడవి పునరుత్పత్తికి దోహదపడతాయని, జంతువులు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ప్రతి జీవికి ప్రకృతిలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

అభివృద్ధి -- సంరక్షణకు సమ ప్రాధాన్యం

కావల్ టైగర్ రిజర్వ్‌లో పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు అడవి అందాలను ఆస్వాదిస్తూనే వన్యప్రాణుల సంరక్షణ పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.

అనంతరం విలేకరులు అడవిలోని ప్రకృతి సోయగాలు, పక్షుల కిలకిలారావాలు, వన్యప్రాణుల ఆవాసాలను పరిశీలించారు. ఈ పర్యటన ద్వారా కావల్ అడవుల ప్రాముఖ్యత, జీవవైవిధ్య విలువలు, ప్రకృతి పరిరక్షణ అవసరంపై అవగాహన మరింత పెరిగిందని పలువురు విలేకరులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జన్నారం, ఇందన్ పెల్లి రేంజ్ ఆఫీసర్లు బాబా కాదిర్ వలి, లక్ష్మి నారాయణ

# షాబాద్ డిప్యూటీ తహశీల్దార్‌గా రవికుమార్ బాధ్యతల స్వీకరణ



షాబాద్, జూన్ 04(విజన్ ఆంధ్ర) షాబాద్ మండల డిప్యూటీ తహశీల్దార్‌గా రవికుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రవికుమార్ మాట్లాడుతూ...మండల ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని రవికుమార్‌కు అభినందనలు తెలియజేశారు. మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# జడ్చర్లకు రెవెన్యూ డివిజన్ హోదా, సీఎం రేవంత్‌కు వినతి ఇచ్చేందుకు రెడీ

**- సీఎం పర్యటనలో వినతిపత్రం ఇచ్చేందుకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సహకారం కోరిన సాధన సమితి**

**- డివిజన్ లేక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ప్రజల ఆవేదన**

**- వ్యాపార, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన జడ్చర్లకు హోదా అవసరం**

**- ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని సీఎంకు విజ్ఞప్తి**

జడ్చర్ల, జూన్ 4,(విజన్ ఆంధ్ర): జడ్చర్ల నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ జూన్ 5న జడ్చర్లకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి వినతిపత్రం అందించనుంది. మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సాధన సమితి కోఆర్డినేటర్లు డాక్టర్ వడ్త్యావత్ రమేష్ నాయక్, బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వినతిపత్రం అందించేందుకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకరించాలని సమితి నేతలు విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల వ్యాపార, పారిశ్రామిక పరిపాలనపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, అయినప్పటికీ రెవెన్యూ డివిజన్ హోదా లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. రెవెన్యూ సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల సమయం, ధనం వృథా అవుతున్నాయని తెలిపారు. జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్న ఈ చిరకాల వాంఛను



గౌరవిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. డివిజన్ హోదాతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని, మెరుగైన పరిపాలన అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫకీర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్ జహంగీర్ పాషా, బీజేపీ జిల్లా నాయకులు రమేష్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గౌడుగు నర్సింలు, ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రంగయ్య మహారాజ్, పెద్ద అదిరాల నరసింహులు కురుమ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొట్టిన కారు... తృటిలో తప్పిన పెను ప్రమాదం...

పినపాక , జూన్ 04(విజన్ఆంధ్ర): పినపాక మండలం ఏడూళ్లబయ్యారం--రంగాపురం ప్రధాన రహదారిపై గోపాలరావుపేట సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీరు కరకగూడెం మండలానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మన్ దంపతులుగా తెలిసింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో చెట్టు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో కారు దానిని ఢీకొట్టకుండా ఉండటంతో పెను ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని బయటకు తీసి చికిత్స కోసం పినపాక ప్రాథమిక వైద్యశాలకు తరలించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో గ్రామాభివృద్ధిపై చర్చ

ముధోల్ :జూన్ 04:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల పరిధిలోని అష్ట గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గత 99 రోజుల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై గ్రామసభలో సమగ్రంగా చర్చించారు. గ్రామాభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిఓ శివకుమార్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. అలాగే గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) శివకుమార్, బ్రహ్మన్ గావ్ క్లస్టర్‌కు నూతనంగా నియమితులైన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) రమేష్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, అంగన్‌వాడీ టీచర్లు దమయంతి, దేవిక, కొత్తూరు సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

# గిరిజన బిడ్డకు డాక్టరేట్

**కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పిహెచ్ ల్.డి పట్టా..**

**- రాష్ట్రపతి కార్యాలయం నుండి పిలుపు**

బుద్దారం జూన్ 04 (విజన్ ఆంధ్ర ): గోపాల్ పేట మండలం లక్ష్మీ తండా కు చెందిన రవి నాయక్ బుద్దారం దామోదర్ రెడ్డి మెమోరియల్ పాఠశాల పూర్వ విద్యార్థి, గురువు రామ్మూర్తి శిష్యుడు రవి నాయక్

గోపాలపేట మండలం బుద్దారం లక్ష్మీ తండా కు చెందిన ముడావత్ రవి నాయక్ హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఞ్ఖు ణతీఅజవఅ ాజూ–జూతీశ్ఖుఎష్ట్రవం బంఅఅస్త్ర వఞజూశ్రీఖఅఖుఎశ్రీవ ా× టశీతీ అఅనబర్‌తీఖుశ్రీ ాజూజూశ్రీఅఎష్ఖ్అశీఅం." విషయంపై పరిశోధన చేసి పీహెచ్ డీ డాక్టరేట్ పట్టా పొందాడు... ఒక నిరుపేద కుటుంబంలో గిరిజన తండా అయిన లక్ష్మీ తాండలో చెందిన ముడావత్ తార్య, రాములమ్మ లకు మొదటి సంతానంగా ముడావత్ రవి నాయక్ జన్మించారు. రవికి భార్య జ్యోత్స్న, పాప దీపాన్విత ఉన్నారు. బుద్దారం గ్రామంలో ఆర్.దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో రామ్మూర్తి గారి అడుగుజాడల్లో నడుస్తూ ఏడవ తరగతి వరకు చదువుకొని నాగార్జునసాగర్ లోని గురుకుల పాఠశాలకు ఎంపిక అయ్యి ఎనిమిదవ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదవడం జరిగింది. హైద్రాబాద్ లోని శ్రీ చైత్యన జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఇంటర్మీడియట్ పూర్తి చేయడం జరిగింది. మొయినాబాద్ లోని విద్యజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసుకొని ఉస్మానియా యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఎంటెక్ పూర్తిచేసుకుని దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీలో ఒకటైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పిహెచ్డి ఎంట్రెన్స్ లో ప్రతిభ కనబరిచి అందులో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అడ్మిషన్ పొంది ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రొఫెసర్లో నేషనల్ లెర్నింగ్ా1 విభాగంలో ప్రావీణ్యం పొందిన ప్రొఫెసర్ అతుల్ నేఘీ దగ్గర నుండి పీహెచ్డీ పట్టా పొందాడు. వివిధ విదేశాలలో కాన్ఫరెన్స్ లలో థాయిలాండ్ లాంటి దేశాలలో వెళ్లి ప్రసంగించడం జరిగింది. ఐఐటీ బాంబే,ఐఐటీ జోద్ పూర్,ఐఐఐటీ హైద్రాబాద్, ఐఎస్ బీ హైద్రాబాద్,ఐఐటీ హైద్రాబాద్ లాంటి విశ్వవిద్యాలయాలలో పాల్గొనడం జరిగింది. ప్రపంచస్థాయి సైంటిస్ట్ రిసార్ట్స్ వివిధ రకాల ఇండస్ట్రీస్ ఎక్స్పర్ట్ లతో ముఖాముఖి పాల్గొనడం జరిగింది. దేశంలోనే అత్యున్నతమైన కంప్యూటర్ ఆఫ్ సైన్స్ జర్నల్స్ లో రీసెర్చ్ వర్క్ పబ్లిష్ చేయడం జరిగింది. ప్రస్తుతం దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీ లో ఒకటైన ఆంధ్రప్రదేశ్ లోని ా=వీ యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫేసర్ గా పని చేస్తున్నాడు. తనకు తోడుగా నిలిచిన కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు,మరియు పాఠశాల స్థాయి, కళాశాల స్థాయి, యూనివర్సిటీ స్థాయి మిత్రులకు ధన్యవాదముల తెలిపారు

డాక్టరేట్ పట్టా పొందిన ముడావత్ రవికి రాష్ట్రపతి కార్యాలయం నుండి పిలుపు

జూన్ 02 వ తేదీన జనజాతీయ గరిమా ఉత్సవ్ వేడుకలలో భాగంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత రాష్ట్రపతికి మరియు తమ ప్రతిష్టాత్మక గిరిజన స్కాలర్‌షిప్ పథకాల లబ్ధిదారులకు మధ్య ఒక ప్రత్యేక సమావేశాన్ని ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో ఏర్పాటు చేశారు."బిర్సా లైవ్స్ ఇన్ న్యూ భారత్ వీక్" (మే 25--జూన్ 2, 2026) సందర్భంగా జరగనున్న ఈ సమావేశం, గిరిజన నాయకుడు భగవాన్ బిర్సా ముండా వారసత్వాన్ని స్మరించుకోవడంతో పాటు, గిరిజన వర్గాల యువతకు స్ఫూర్తినివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ జనజాతీయ ఈ ఉత్సవం విద్య, నాయకత్వం మరియు సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహిస్తూనే, గిరిజన వర్గాల సాంస్కృతిక వారసత్వం మరియు వారు అందించిన సేవలను గుర్తించుకుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా సుమారు 200 మంది విజయవంతంగా పీహెచ్డీ పూర్తి చేసిన గిరిజన అభ్యర్థులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రపతి యొక్క ప్రత్యేక ఆహ్వానంతో బుద్దారం లక్ష్మీతాండాకు చెందిన డాక్టర్ ముడావత్ రవి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దేశంలోనే ప్రఖ్యాత గాచిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి 2026లో ాష్ట్రణ పట్టా ( కంప్యూటర్ సైన్స్) అందుకున్నాడు.



డాక్టరేట్ పట్టా పొందిన ముడావత్ రవికి గ్రామస్థుల అభినందనలు.

గోపాలపేట మండలం బుద్ధారం లక్ష్మి తాండకు చెందిన ముడావత్ రవి నాయక్ కు డాక్టరేట్ రావడం తండావాసులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఒక గిరిజనతండాలో జన్మించిన యువకుడికి కంప్యూటర్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ రావడం చాలా గర్వించదగ్గ విషయమని తన పలువురు కొనియాడారు.

# చర్లలో ఘనంగా సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ వార్షికోత్సవం !



చర్ల, జూన్ 4 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సత్యనారాయణపురం సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో 85వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి,ఈ కార్యక్రమానికి అధికారులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు**

వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రత్యేక ప్రదర్శ న లు, అలాగే జి,లక్ష్మణ్ కుమార్ ఆద్వర్యం లో స్థానిక పాఠశాల విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి, స్థానిక పాఠశాల విద్యార్థులు జి సుహర్షిత, జి సుగీతిక, కుప్పాల సాయి ధనుష్ తమ నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు, సీనియర్ జర్నలిస్ట్ సి.ఎల్. నారాయణ (చిన్న) దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఆలపించిన దేశభక్తి గీతం అందరిలోనూ స్ఫూర్తిని నింపింది,?ఈ వేడుకల్లో 81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్, సెకండ్ కమాండెంట్ సంతోష్ సింగ్ చౌహన్, డిప్యూటీ కమాండెంట్ రాజేష్ డోగ్రలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలోనూ, ప్రజల రక్షణలోనూ సీఆర్పీఎఫ్ సేవలని కొనియాడారు, అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, సిబ్బందిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



## ఖేత్ బచావో అభియాన్ - 2026

## ప్రత్యేక గ్రామసభలు నిర్వహణ

అచ్చంపేట జూన్ 4 (విజన్ ఆంధ్ర) : ఖేత్ బచావో అభియాన్ -- 2026 కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని పోలిశెట్టిపల్లి, చెన్నారం, మహాదేవ్పూర్, మంగళకుంటపల్లి, గట్టుతుమ్మేన్ పోలేపల్లి గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడమైనది.

ఈ గ్రామసభలలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం లక్ష్యాలు, పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యత, మట్టి పరీక్షలు, సమతుల్య ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, సహజ వ్యవసాయం, నానో యూరియా వినియోగం, ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు, కరువును తట్టుకునే ఆరుతడి పంటల సాగు మరియు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడమైనది.

ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి కావేటి నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాఘవులు, మండల పంచాయతీ అధికారి నర్సిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కేశవ్,

వివిధ మండల స్థాయి అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు శిరీష, బినతి మౌనిక, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు ఆయా గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## చారకొండ లో రెండు వాహనాలను ఢీ కొట్టి బోల్తా పడిన లారీ

### - తప్పిన పెను ప్రమాదం

చారకొండ, జూన్ 4 (విజన్ ఆంధ్ర) రెండు వాహనాలను ఢీ కొట్టి లారీ బోల్తా పడిన సంఘటన గురువారం నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ తిర్మల్ రావు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్లలో చక్కర లోడుతో గుంటురుకు వెళ్తున్న లారీ మండలంలోని గోకారం గ్రామానికి చెందిన సిరిగిరి సైదులు తన ఆశోక్ లాండ్ ఆటోలో గోకారం, చంద్రాయన్ పల్లి గ్రామాలకు చెందిన జక్కుల బుజ్జమ్మ, జమ్ముల అంజయ్యలకు చెందిన మామిడి పండ్లను నల్గొండ జిల్లా దేవరకొండలో నుంచి తమ స్వగ్రమానికి తిరిగి వస్తుండగా మండల కేంద్రంలోని జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద ఎదురుగా అతివేగంతో వస్తున్న లారీ ఆటో మ నందు కట్ చేయడంతో లారీ వెనకభాగం అటోకు తగిలి బోల్తా పడింది. అటోలో ఉన్న జమ్ములమ్మ గాయాలు అయ్యాయి. అదే క్రమంలో కల్వకుర్తి నుండి చారకొండకు వస్తున్న కారును వెనకనుంచి కారుపైకి దూసుకెళ్లి లారీ బోల్తా పడింది. దీంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. కారు డ్రైవర్ కలగోని వెంకటేశ్ గౌడ్ చాకచక్యంతో ప్రమాదం నుంచి బయట పడ్డాడు. లారీ బోల్తా పడిన వద్ద మండల కేంద్రానికి చెందిన భూత్పూరు శంకరయ్య కిరాణం షాపులో ఉన్న ముందుబాగంలో కౌంటర్,ఫ్రిజ్ పూర్తి ధ్వం సమైంది. దీంతో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఈసంఘటన స్థలాన్ని తహసీల్దార్ ఉమా,వంగూరు ఎన్ఐ మాధవరెడ్డిలు పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మండల కేంద్రంలో బారీ కేడ్లను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఉమా పోలీసులకు సూచించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుమల్ రావు తెలిపారు.



# డిచ్పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

## రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జూన్04:( విజన్ ఆంధ్ర) నేషనల్ హైవే 44 పై గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మధ్యాహ్నం సుమారు 3:20 గంటల సమయంలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ (౮+ 16 ౘా 6637) పై కామారెడ్డి వైపు నుంచి జక్రాన్ పల్లి వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో డిచ్పల్లి మండలం పరిధిలోని చీం- 44 పై నిజామాబాద్ వైపు ఉన్న మలుపు వద్ద వారి ముందుగా వెళు ్తున్న ఫోర్డ్ కారు (ఘ్రా 28 దీఔ 8888)ను తప్పించబోయే, ప్రయత్నంలో వెనుక వైపు నుండి వచ్చిన లారీ ఢీ కొని, అట్టి లారీ ఈ ఇద్దరి మీద నుండి వెళ్లిన్నది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటనపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సంఘటన స్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్న కమిషనర్ , ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను సమీక్షించారు. అనంతరం జాతీయ రహదారి అధికారులు, రవాణా శాఖ అధికారులు, పోలీసు అధికారులతో మాట్లాడి , భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం , ప్రమాదకర మలుపుల వద్ద రిఫ్లెక్టర్లు , సైన్‌బోర్డులు , స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయడం , రాత్రి సమయంలో వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా వెలుతురు సదుపాయాలు కల్పించడం , అతివేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని , నిర్లక్ష్యంగా , అతివేగంగా వాహనాలు నడపరాదని , ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని , సురక్షిత ప్రయాణానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిజామాబాదు ఏసిపి ప్రకాష్ , డిచ్పల్లి సిఐ , వినోద్ ,డిచిపల్లి ఎస్.ఐ ఆరిఫ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది. మృతుల వివరాలు.. చిన్నస్వామి, తండ్రి పేరు శివ, వయస్సు 20 సంవత్సరాలు, కులం కాశ, వృత్తి విద్యార్థి, నివాసం వైఎస్ఆర్ కాలనీ, జక్రన్ పల్లి , బలరాం నాని, తండ్రి పేరు జగన్నాథ్, వయస్సు 20 సంవత్సరాలు, కులం కాశ, వృత్తి స్టోన్ కట్టర్, నివాసం వైఎస్ఆర్ కాలనీ, జక్రాన్ పల్లి

# 99 రోజుల ప్రగతి ప్రణాళిక విజయోత్సవం

### - వార్డు సభలో పాల్గొన్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి



వడ్డేపల్లి జూన్ 04 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక విజయవంతంగా పూర్తైన సందర్భంగా, ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలియజేసేందుకు వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ , 4వ వార్డులలో ఏర్పాటు చేసిన వార్డు సభలో వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మంజుల ధర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ మంజుల ధర్మ మాట్లాడుతూ!

ప్రజల సంక్షేమం , అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "ప్రజా పాలన ప్రగతి నివేదిక" ద్వారా గత 99 రోజులలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు , ప్రజలకు అందించిన సేవల గురించి వివరించారు.

"ఒక మార్పు -- అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సాధికారత మరియు సామాజిక భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుక సాగుతోందని తెలిపారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే వార్డు సభల ముఖ్య ఉద్దేశమని పేర్కొంటూ, ప్రతి పౌరుడు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

3వ వార్డు కౌన్సిలర్ శ్రీ చిన్ని బాబు గారులి మాట్లాడుతూ! వార్డుల అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే మున్సిపాలిటీ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ అశోక్ రెడ్డి , మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, 3వ ,4వ వార్డుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రమజీవుల సేవకు..
# 'ఆదర్శ' వందనం..!

**- పెద్ద దగడ గ్రామసభలో హృదయాలను కదిలించిన అరుదైన దృశ్యం**

**- పారిశుద్ధ్య కార్మికులకు పాదాభివందనం చేసిన ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్**

చిన్నంబావి, జూన్ 4 : (విజన్ ఆంధ్ర) అధికార హోదా ఇచ్చే గర్వాన్ని పక్కనబెట్టి.. సమాజం కోసం నిరంతరం శ్రమించే అట్టడుగు వర్గాల సేవలను ఓ ఉన్నతాధికారి అరుదైన రీతిలో కొనియాడారు. నిత్యం పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఆయన సాక్షాత్తూ పాదాభివందనం చేసి తన సంస్కారాన్ని చాటుకున్నారు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పెద్ద దగడ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఈ మానవీయ దృశ్యం ఆవిష్కృతమై, సభకు హాజరైన వారి హృదయాలను కదిలించింది.

నిరంతర శ్రమకు నీరాజనం:

గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ అధ్యక్షతన గురువారం పెద్ద దగడలో ప్రత్యేక గ్రామసభ జరిగింది. ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ, వర్షాకాల సన్నద్ధత, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఆదర్శ్ గౌడ్.. గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. "ప్రజలంతా నిద్ర లేవకముందే.. ఉదయం ఐదు గంటలకే విధుల్లోకి చేరి, గ్రామ వీధులను శుభ్రపరుస్తూ, చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే మీ సేవలు అమూల్యమైనవి. మీ శ్రమకు సాటిలేదు" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అంతటితో ఆగకుండా, వేదికపైనే ఉన్న కార్మికుల వద్దకు వెళ్లి వారికి పాదాభివందనం చేశారు. ఒక ఉన్నతాధికారి తమకు కాళ్లకు మొక్కి గౌరవించడం చూసి కార్మికులు ఆనందబాష్పాలు రాల్చారు. ఈ అరుదైన సంఘటనతో సభలో ఒక్కసారిగా చప్పట్లు మార్మోగాయి.

?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలి

- **పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
- **మున్సిపల్ చైర్ పర్సన్ పి అరుణ శ్రీనివాసులు**



కొత్తకోట జూన్ 04(విజన్ ఆంధ్ర): కొత్తకోట: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో 1, 2, 3 మరియు 15వ వార్డులకు సంబంధించిన వార్డు సభలు కొత్తకోటలోని ఉర్దూ మీడియం పాఠశాల లో వార్డు సభలు నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీమతి పోతులపల్లి అరుణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, వనమహోత్సవం కార్యక్రమం కింద చేపట్టనున్న మొక్కల నాటకం గురించి, తడి చెత్త - పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రీ-ప్రైమరీ విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలలోని ప్రీ-ప్రైమరీ తరగతుల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ వార్డు సభలలో వర్షాకాల సన్నద్ధతకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, మురుగు కాలువల పూడికతీత మరియు శుభ్రత పనులు, నీటి నిల్వలు నీరు నిలిచిపోయే ప్రాంతాల నివారణ చర్యలు, పారిశుధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు మరియు నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, బడి బాట కార్యక్రమం, మాదక ద్రవ్యాల నిర్మూలన, నషా ముక్త్ భారత్ కార్యక్రమం, వార్డుల అభివృద్ధికి సంబంధించిన ఇతర స్థానిక సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అలాగే ఆయా వార్డుల ప్రజల నుండి వివిధ సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతులు స్వీకరించి ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదయ్య, పి. కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఎన్ జె బోయెజ్, రవీందర్ రెడ్డి, అబ్దుల్ నబి, మురళి యాదవ్, అజ్మత్ ఖాణం సలీం ఖాన్ , సుధారాణి, మాజీ కోఆప్షన్ జే ఎం మిశేక్ కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ, ఐసీడీఎస్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముక్రా కే గ్రామంలో గ్రామ సభ



ఇచ్చోడ, జూన్ 04, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని ముక్రా కే గ్రామంలో...99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు... ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుమల కు గ్రామం లో గల పలు సమస్యలను గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్ బాలాజీ, వివరించారు....ప్రతి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని అలాగే రైతులు ప్రస్తుతం వర్షాలు ఆలస్యంగా కురిసే అవకాశం ఉంది కాబట్టి పంటలు వేయవద్దని,బిల్లు లేని విత్తనాలు కొనవద్దని..బిల్లు ఉన్న విత్తనాలు కొని బిల్లులు భద్ర పరచాలని,నానో యూరియా ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ.పి. ఓ.మోహన్, పంచాయతీ కార్యదర్శి,అంగన్వాడీ టీచర్, ఉపాధి హామీ టి.ఏ,ఆశా కార్యకర్త, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# రూల్స్ రామ్ రామ్... చైతన్య(0) నిల్!!




- **ఘర్ కా అందర్ బుక్ బిజినెస్..!**
- **కార్పొరేట్ ఓవర్ యాక్షన్..విద్యాశాఖకు ఫిర్యాదు**
- **గుట్టు రట్టు చేసిన స్టూడెంట్ ఆర్గనైజేషన్స్**
- **బుక్స్ బంకర్ బట్టబయలు.. ఇంట్లో నిల్వలు సీజ్**
- **ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో**
- **ప్రై"వేటు" బడిపై విద్యా శాఖ "వేటు" వేస్తుందా?**

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 4 (విజన్ ఆంధ్ర) : అక్షరాలు నేర్పించాల్సిన అక్షరాలయాలు.. నోట్ల కట్టలు లెక్కించే కార్పొరేట్ అడ్డాలుగా మారుతున్నాయి. విద్యాబుద్ధులు నేర్పే 'పాఠ'శాలలు.. వ్యాపార సామ్రాజ్యాలను తలపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ నిబంధనలు వీరికి చుట్టపండలు. చట్టాలు చుట్టపుచూపులే. తాజాగా పెద్దపల్లి జిల్లా కేంద్రం గోదావరిఖనిలో వెలుగుచూసిన ఒక స్కూల్ భాగోతం కార్పొరేట్ విద్యాసంస్థల ఓవర్ యాక్షన్‌కు, బరితెగింపునకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

**సప్తగిరి కాలనీలో 'బుక్స్ బంకర్'.. గుట్టు రట్టు!**

స్కూల్ ప్రాంగణాల్లో ఎలాంటి వ్యాపారాలు చేయకూడదనే నిబంధన ఉండటంతో.. ఈ కార్పొరేట్ పెద్దలు సరికొత్త స్కెచ్ వేశారు. నివాస గృహాలనే 'బుక్స్ బంకర్లు'గా మార్చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక సప్తగిరి కాలనీలోని ఒక ఇంట్లోభారీ మొత్తంలో నిల్వ ఉంచిన పాఠ్యపుస్తకాల వ్యవహారాన్ని విద్యార్థి సంఘాల నాయకులు వెలుగులోకి తీసుకురావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంట్లో భారీగా పుస్తకాలను నిల్వ ఉంచి, అక్కడి నుంచే విక్రయాలు సాగిస్తూ 'ఘర్ కా అందర్ బుక్ బిజినెస్' మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్న వైనాన్ని పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన విద్యార్థి సంఘాలు బట్టబయలు చేశాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన పుస్తకాల గురించి విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించడంతో, అధికారులు సదరు గదిని సీజ్ చేయడం జరిగింది. ఈ చర్యతో విద్యారంగంలో జరుగుతున్న అక్రమాలపై మరోసారి దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. "చదువుల తల్లిని పూజించాల్సిన చోట.. నోట్ల కట్టల పూజ జరుగుతోంది. బయట మార్కెట్లో తక్కువ ధరకు దొరికే పుస్తకాలను, తమ సొంత లోగోలతో ముద్రించి, ఐదు రెట్లు ఎక్కువ ధరకు ఇళ్లల్లో పెట్టి మరీ బలవంతంగా అమ్ముతున్నారు. ఇది పక్కా మాఫియా కాదా?" అని నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**కన్నీరు పెడుతున్న తల్లిదండ్రులు..**

విద్యాసంవత్సరం ప్రారంభమైందో లేదో.. అప్పుడే మధ్యతరగతి తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఫీజుల భారం ఒకవైపు ఉంటే.. పుస్తకాలు, యూనిఫారాల పేరుతో ప్రైవేట్ స్కూళ్లు చేస్తున్న దోపిడీ సామాన్యుడి నడ్డి విరుస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసైనా సరే, అడిగినంత ఇచ్చుకోక తప్పని స్థితిలో తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇది వ్యాపారమా? లేక విద్యా దోపిడీయా? అని సెంటిమెంట్‌తో కన్నీరు పెట్టుకుంటున్నారు.





ఈ ప్రై"వేటు" బడిపై విద్యా శాఖ "వేటు" వేస్తుందా?

విద్యార్థి సంఘాలు ఆధారాలతో సహా అక్రమాలను బట్టబయలు చేసి, గదిని సీజ్ చేయించిన నేపథ్యంలో.. విద్యాశాఖ ఇకనైనా గట్టి చర్యలు తీసుకుంటుందా? లేక కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి తలొగ్గి మామూలు 'మామూలు'గానే తీసుకుంటుందా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. వ్యవస్థ మారాలి. చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం కాకూడదు. నిబంధనలను తుంగలో తొక్కి, తల్లిదండ్రుల శ్రమను దోచుకుంటున్న ఇలాంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ కఠినమైన 'వేటు' వేయాల్సిందే. లేదంటే సామాన్యుడికి చదువు అనేది కేవలం 'అందని ద్రాక్ష'గానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వమా.. ఇకనైనా మేల్కో! ఈ అక్షర దోపిడీకి శాశ్వతంగా అడ్డుకట్ట వేయి.

**తల్లిదండ్రుల జేబులే టార్గెట్ : విద్యార్థి సంఘాల ఆగ్రహం!**

విద్యార్థి, యువజన సంఘాల నాయకులు బి.దుర్గాప్రసాద్, కే.సాగర్, బి.ప్రసన్న, బి.వంశీకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థుల చదువును వ్యాపారంగా మార్చి పుస్తకాల పేరుతో తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ద్వారానే బోధన సాగించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాలు వాటిని అస్సలు పట్టించుకోకుండా తమ సొంత పుస్తకాలను విక్రయించడం ద్వారా తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నాయి.